విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — ఆగష్టు ౨౦ వ తేది ౧౯౩౬ గురువారము — అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ — త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. — సంచిక ౩౦

శా శ ౧౮౫౮ — శ్రీధాత సం॥ అధిక భాద్రపద శు॥ ౪ గురువారము — ౧౪ మెహరు ౧౩౪౫ ఫ

సత్యాన్వేషకుడు వ్రాసినను, మాట్లాడినను ఒకరి ముఖప్రీతికై చేయజాలడు. వాదృష్టికివచ్చిన అన్ని విషయములలోను నేనుచిరకాలము సత్యముకై చేయుచుండిన అన్వేషణలో ఎప్పుడుగాని అప్పుడు ఆలోచనలోనుండిన విషయములనుగూర్చి నాఅభిప్రాయము సరియైనదని అందరికినినమ్మకము కలిగించలేకపోతినని నేనెఱుగుదును హిందీ ప్రచారకవిషయములో నేను కొందరు ముసల్మానుమిత్రుల మనస్సులకు ఎంతకష్టము కలిగించితినో హిందూమిత్రులకు అంతకంటె తక్కువ కలిగించి యుండలేదు కాని నాఅభిప్రాయములను విమర్శించువారలు నాదితప్పని నాకునమ్మకము కలిగించనంతవరకు, వారలు నాఅభిప్రాయమును మార్చుకొనవలసినదని కోరుచున్నారనుమాత్రాన నేనుమార్చుకొందునని పొరబడకొనరాదు. ఇట్లు ఒకరు నాకువ్రాసిన లేఖలో నాఅభిప్రాయము శాస్త్రీయదృష్టియందును చారిత్రక దృష్టియందును సరియైనదైనను, ముసల్మానులు సర్వసాధారణభాషను "హిందీ-ఉర్దూ" లేక "ఉర్దూ" అనివాడవలయునని నన్ను కోరుచున్నారు [illegible] ముసల్మాను విమర్శకులకు తగినట్లు [illegible] అభిప్రాయమును మార్చుకొనవలెనని [illegible] ఆక్షేపణ భాషవిషయమైనది [illegible] ఉన్న పేరును గూర్చినది ఇ[illegible] జరిగిన హిందూప్రచారసభలు నేనొసగిన ఉపన్యాసమును మరియొకదృష్టితో ఆక్షేపించుచు వ్రాయబడిన లేఖయొకటి నాకు చేరినది అవి చాల దీర్ఘలేఖ అందుండి ఈక్రింద ప్రస్తుతమునకు సంబంధములైన భాగములను ఉద్ధరించి వ్రాయుచున్నాను.

"బెంగుళూరులో మీరుచేసిన ఉపన్యాసములో, మీరు కర్ణాటకరాష్ట్రమందలి ౧౧౦ లక్షల స్త్రీ పురుషులతో పరిచయము కలిగియుండుటకై వారలనందరిని హిందీ నేర్చుకొనవలెనని కోరితిరి మీరు ఈఉపదేశమును మాతృభాషను నేర్చుకొన్నవారలకు మాత్రమే చెప్పియుండలేదు. అందరును మాతృభాషను నేర్చుకొని యున్నారనకొనినను సామాన్యజనులందరును తమ మాతృభాషకాక మరొకభాషను నేర్చుకొనుట సాధ్యముకాదు మరియు అభిలషణీయముకాదు సామ్యవాదుల సమాజము కాదు. అఖిలభారత దేశమునకు గనుక నాయకులుగా పనిచేయువారలును వర్తకులును ఉత్తరహిందూస్థాన ప్రజలతో కలియవలసియుండు ఇతరులును మాత్రమే హిందీని నేర్చుకొనగలరు. వారలే నేర్చుకొనదగును వారలు నేర్చుకొనునట్లు చేయుటకు మీ ప్రచారమును చేయవలెను. వారలకు అవసరము కొట్టి వారలే నేర్చుకొనగలరు

హిందీ రాష్ట్రములలోని వ్యవహారభాషలను అనాగరికములైనవియు నాటిని పోషించుటకే ఉపకరించునవియు

మీరుచెప్పినను వాస్తవము అట్లులేదు నేను తమిళనాడులో విద్యాసంస్థలలో అనేకులు ఆలోచన చెప్పినను ఏ విషయమునుగాని గ్రహించినను ఇంగ్లీషులోనె తమిళములోకాదు వారు తమిళమును సంపూర్ణముగా ఉపేక్షించినారు అంతటితోపోక ఆహిందీ సభలలోను తాము తమిళములో భాషించుటగాని లభించుటగాని చేతగాదనియు ఇంగ్లీషులో చందుపనులను మహావేగముతో చేయగలమని ఘోషించుచు గర్వించుచున్నారను సంగతిమీకు తెలిసినచో వారలు ఎంత జ్ఞానదాస్యమున మునిగియున్నారో మీరు గ్రహించగల్గుదురు ఇప్పుడువారిలలో కొందరు తమిళసహాయముతోగాక ఇంగ్లీషు ద్వారా హిందీనేర్చుకొనుటకు ప్రారంభించినారు మొత్తముపై ఘనతవెంచి గ్రంథాలయము చేయగలరు వారలు ఇంగ్లీషులోగాక హిందీలో ఆలోచనలు చేయుటకు ప్రారంభింతురు ఎవడైనను గుజరాతీయుడు వచ్చి తానుహిందీలో మంచివ్యాసమును వ్రాయగలను కాని గుజరాతీలో వ్రాయలేనని చెప్పునకో మీరు, ఆతనివిషయమై విచారపడుదురు దేశమింకను స్వరాజ్యమును పొందగలగకున్న చాల దూరములోనున్నదని నేను తమిళనాడులో అనేకులు తమకుహిందీకంటె తమిళమే ఎక్కువబాగుగా తెలియునని చెప్పుటకు ప్రారంభించినారు

ఎవడుగాని తనమాతృభాషను ఎరిగి ఇతరభాషను నేర్చుకొనవలెనని అదిదేవభాషయైనను నేర్చుకొనరాదు ఈ సందర్భమున నేను హిందీవ్యామోహముగలవారలకు మిమ్ములనే ఆదర్శముగ చూపుచుంటిని మీరు హిందీ భారతదేశమునకు సామాన్యభాషయని చెప్పుచున్నను మీ "స్వీయచరిత్ర"నుగాని, "సత్యాగ్రహము"నుగాని గుజరాతీభాషలో వ్రాసితిరేగాని హిందీలో వ్రాసియుండలేదు మీరు వానిని హిందీలో వ్రాసియుండినచో మీరు మీభావములో చెప్పినట్లు ఇంకను ఎక్కువముగ తెలిసియుండెడిది కాని మీరు గుజరాతీలోనే వ్రాసితిరి ఇట్లు ఈవిషయమున మీబోధయు ఆచరణయుభిన్నములైనను మీఆచరణ సరియైనదని నా అభిప్రాయము కావున జనులను నేను మీరు చెప్పినదిగాక చేయువానిని ప్రమాణముగ గ్రహించుమని కోరుదును

స్వరాజ్యమనిచెప్పి ఒకభాషను ఎన్నుకొని మాట్లాడువారలందరికిని నిర్బంధము చేయరాదు మాతృభాషకే అగ్రస్థానమీయవలెను. భారతదేశమునకు సామాన్యభాషయగు హిందీకి రెండవస్థానమిచ్చిన చాలును నిజమైన భావ స్వాతంత్ర్యము ఉత్సాహము మాతృభాషద్వారా మాత్రమే రాగలవు

ఇక లిపి విషయమునకు వచ్చెదను ౪-౫-౧౯౩౬ తేదినాటి "హరిజన్" పత్రికలో ఇందూరులోజరిగిన హిందీసాహిత్య సమ్మేళనములో ఆమోదించబడిన తీర్మానములనుగురించి వ్రాయుచు, మీరు ఉర్దూలిపియెడ కొంత పక్షపాతము చూపినారు ఇది న్యాయముగుటలేదు. బెంగుళూరులో మీ ఉపన్యాసములో కూడ మీరు ఉర్దూలిపియెడ జరిగే పక్షపాతము చూపితిరి సంస్కృతభాషనుండి పుట్టినట్టి లేక విశేషముగా సంస్కృత సంయోగముచే మారినట్టిఅన్ని భారతీయభాష లిపులను మీరు నాశనము చేయజూచుచున్నారు భిన్నభాషలను నేర్చుకొనువారలకొఱకై అలిపులనన్నిటినితొలగించి దేవనాగరిని స్థాపించజూచుచున్నారు హిందువులును ముసల్మానులును మాటలాడు ఒకేభాషకు మీరు రెండులిపులను, దేవనాగరిని ఉర్దూను ఉంచజూచుచున్నారు వేర్వేరు తదితరభాషలను మాట్లాడు జనులు లక్షలకొలదిమంది ఉన్నను వారలలిపులు దేవనాగరిచే తొలగింపబడుచుండ చూచుచు ఊరకుండవలెను, ౧౩౦౦ లక్షలమంది హిందువులతోను ౨౦౦ లక్షల మంది ముసల్మానులతోను కలసిమెలసి యుండుటకుగాను హిందీ—హిందూస్థానీభాషను ఉర్దూలిపిని నేర్వవలెను ఇదిపరిహాస్యముగ కనబడుటలేదా, ఇంతకంటె కఠినముగ ఇతరులను అనగ్రదొక్కు పద్ధతిగలదా? ఈవిధానము యొక్క పరిణామమేమనిన రెండులిపులలోటి హిందీఅప్ప తక్కిన భాషలు లేకుండపోవుట ఎలనగా అన్నిభాషలకును దేవనాగరిలిపి ఏర్పడవలెను అందఱును హిందీ నేర్చుకొనినవారలగుదురు, మాతృభాషలలోని గ్రంథములన్నియు హిందీలోనికి అనువదించ బడవలెను మన కంటెకనిసమానముగ జన్మభూమియగు భారతదేశముయొక్క అత్యుత్తమ క్షేమమును కోరియున్న ఉపదేశమును ఇంకనుత్తరిస్తున్నదా? మీరొక నిమిషము ఆలోచించిచూడుడు మీరు తదితరభిన్నలిపులనన్నింటిని నాశనము చేయుటకు పూనినారు ఒకేభాషకు దేవనాగరి ఉర్దూలిపులని రెంటితో అవసరములేకుండ ఒకలిపినిచేయరాదా! ఒకేభాషను మాట్లాడుహిందువులును ముసల్మానులును రెండులిపులను ఏలవాడవలెను?"

నేను కర్ణాటకరాష్ట్రములోని ౧౧౦ లక్షలమంది స్త్రీ పురుషులు హిందీ – హిందూస్థానీ భాషను నేర్చుకొనవలసినదని చెప్పినట్లు నాకే తెలియదు ఉత్తరమునుండి వచ్చువారలందరితో కలియగలసియుండు అందరును హిందీ-హిందూస్థానీ నేర్చుకొనిన నాకు ఆఖండ కొల్లకాని, హిందీమాతృభాషకాని రాష్ట్రములలో ప్రజలందరును హిందీనేర్చుకొనుచో ఈవిలేఖకుడు నన్ను కోరవలెను నేను ఎంతమాత్రము విచారపడను ఇంకను అట్టిపనిని అభినందింతును ప్రతిరాష్ట్రము తనమాతృభాషను నేర్చుకొనుటయేగాక, అఖిలభారతభాషను నేర్చుకొనుటయేగాక అఖిలభారతదేశమున్న అఖిలభారతభాషను నేర్చుకొనుట ఎందుకు అభిలషణీయముగాని సహజముగాని కాదు? అట్లు నేర్చుకొనుట విజ్ఞానవంతులగు కొందరికిమాత్రమే ఏల హక్కుగానుండవలెను? సామాన్యజనులందరికని ఏల హక్కుగా నుండరాదు? ౨౦౦౦ లక్షలజనులుగల ఒకదేశ మంతయు రెండుభాషలు నేర్చుకొనుట నిజముగా చాలగొప్ప విజ్ఞానమును సూచించును. అదొకటి చాల అసంభవమనుసంగతి మరిచిపోకూడదు నిజమే.

అయితే, అన్నిటికంటెను మించిన దురదృష్టమేమనగ, ఏరాష్ట్రముగాని తనమాతృభాషను ఉపేక్షించి ఇప్పుడు తమిళరాష్ట్రములో జరుగుచున్నదని విలేఖకుడు చెప్పిన ప్రకారము

[౧౫ వ పేజీ చూడుడు]

కవితా కేళిమందిరము

కార్మికుడు

మంచళ్ల సుదర్శనాచార్యులుగారు

ఏలరా! నాతండ్రిడీవి
కేలరా యీవంత
కలకాల మీరీతిగా
గష్టించి కృశియింప
ఏలరా నాతండ్రిడీవి
కేలరా యీవంత
దేశోపకారులే పోవిన్న
దీవింపలేరైరి, నీకన్న
సౌఖ్యముం గూర్చువారందున్న
జాడలేలేకుండె గాదన్న
ఏలరా నాతండ్రి......
కడుపు మండినవాడు
కాళ్ల పై బవసించురేవాడు
లేవనెత్తుటకీవె
లేకున్న జీవింతురె వారు?
ఏలరా నాతండ్రి......
కష్టపెట్టినవాడు
నష్టమేమున్నదో! నీకు
దుష్టబుద్ధులెన్నొ
కష్టకష్టంబులంగూర్చు
ఏలరా నాతండ్రి......
నీకండలంజూచి
దండాలు పైకొంటరేగాని
నిండార కడుపంగ
నుండించుకొందురేమంచేను
ఏలరా నాతండ్రి......
ఒకకంట దుఃఖించి
ఒకకంట దీవించువాతల్లి
వికటాట్ట హాస్యాలం
జెకలించదా భాగ్యమేఎల్లి
ఏలరా నాతండ్రి......
పన్నెకట్టినయంత
లోన్నమలై వినుచిల్యరేచెంత
నమ్మినందుకింత
సొమ్ముకట్టలగం జాలిరాకొంత
ఏలరా నాతండ్రి......
అద్దిరంచేమనీ
యొద్దికంలేవుడైనం గాంచంగ
ముద్దుబిడ్డవీవు
గద్దెనెక్కంగనీ కష్టంబె
ఏలరా నాతండ్రి......

శ్రీరామయోగి

ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు

సంపదలమించి సర్వము సన్యసించి
విపిన శైలాలలోగిరియై విహరించి
రమణు దరిజేరి ఆత్మసంయమనవలనం
యోగియైవెల్గె శ్రీరామ యోగివారి
కాంతితపమెల్ల బ్రహ్మ తేజంబుతోడ
కరుణ దొలుకాడు నేత్రయుగ్మమ్ముతోడ
ప్రేమముప్పొంగు హృదయవారిజముతోడ
నిరుపమానంద పరమాత్మ నిష్ఠమెరయు
రాజసప్రకంగసమ్మునం బ్రజ్ఞవమంది
జన్మచేతను తమము వాశమ్మెవర్చి
సత్వగుణముస తేజఃప్రకాశ మెరసి
దివ్యగుణధాముడు త్రిగుణాతీతుండునగుచు.
ఉప్పు నీటముంబుట్టి చిప్పలోవాణి
ముత్తెమ్ము పుట్టి యమూల్యహారీతి
పంకనిమ్మగ్న మగ్నుకీటకంబు
కల్యాణ విజయశంఖంబైవభాతి
ఏమహో పుణ్యమో! ఏయోగబలమో?
నీపాదములం జే సెధన్యమైతి
నిగమాతిగోచర నిఖిలేశుండేరి
అణువులై మహిమలై తేజరిల్లు
ఉత్కృష్టమైన సోహతత్వమ్ము
యోగిరాము నిరూపించుపతను
అత్యున్నతమమ్మడి సోహతత్వమ్ము
భగవాన్ రమణమూర్తి ప్రత్యక్షపరచు
ద్వైత మద్వైతమ్ము తాత్కాలికమ్ము
సర్వమ్ము నేకమ్ము సర్వేశ్వరుండె
సర్వముల్ మడిసర్వ సామాన్యమౌయు
అయనాచలేశు దివ్యాశ్రమమునను
చిరకృతానేక సుకృత విశేషగరిమ
రమణ భగవాను పాదపద్మముల పరము
పదము మదిగోరి గొలుచ ప్రాప్తమయ్యె
రామయోగీంద్రు దివ్యదర్శనమహహా!
మెరుపుగవిచట్టాకట మిరుమిట్లు గొలిపె
ఆహూతోద్భుత తేజ మల్లంతస్వచ్ఛ
దృష్టినొసగెనో ఏమో అత్యున్నతయున
యుగ్మం దిలకించితినినట్లు లోకకాంత
ఆడబోవు తీర్థమెన్నెదు రైనయట్లు
వెనుకంబోయిన తీవలు పిలిచి వేళ
బడినయటుల శ్రీగురువరులదివ్య
దర్శనముకల్గె ముక్తిమార్గమ్ము వెల్గె
మాటరాలేదు సాగిల పడను లేదు
కౌగలించలేను ఇరుగేలు గలుపలేను
[illegible] రానేరనిది యంత
రంగ సర్వస్వమాస సాష్టాంగమైతి
శరణమంటినో మరి కరుణింపుమంటినో
గురుండవంటినో మఱి! చరముండివె
నాన్యథా యటంటినా యేమొగాని స
ర్వాణువులును పకికినట్టులయ్యె
హృదయతంత్రులు సమ్మేళవించిమృదుల
రాగమాలపించెను అంతరాత్మవీణ
అనుపమాన మనిర్వాచ్యమైనభక్తి
ప్రేమమాధుర్య గీతమామతపరత
మౌనియై శాంతముస కృపామయుడతడము
వల్లవ స్పృశించపడన్య! ధన్యోస్మిధన్య
ధన్య! మాంపాహియంటి తథ్యమదినాడు
నేడు, నేనాడుగూడ తండ్రీ! నమోస్తు!



హైదరాబాదు మద్యపాన నిరోధ సంఘము

ఈసంఘముయొక్క ఉపాధ్యక్షులగు దివాన్ బహాదర్ అరవముద్దయ్యంగారు బి ఏ బిఎల్, గారు ఈ క్రిందిప్రకటన చేయుచున్నారు —

మద్యపాన నిరోధసంఘముయొక్క అధ్యక్షులగు నవాబు మిర్జాయార్జంగుగారు ఇంగ్లాండు పోవలసివచ్చినందున కార్యనిర్వాహకసంఘముయొక్క పని వారు వచ్చినతర్వాత మొన్నటి జూలై నెలలో ఆరంభమైనది. మొట్టమొదట చేయవలసినపని సొంతరోగాలను అపనులను చేయవలసియున్నది. ఈసంఘముయొక్క కార్యాలయము ఇప్పుడు క్రొత్తమొజంజాహీ మార్కెటుకు సమీపమున నాంపల్లి స్టేషనుకుపోవు రోడ్డునకు కొంచెముదూరములో ఒకయిల్లు తాత్కాలికముగ అద్దెకిరాయకుతీసికొనబడినది అక్కడ వారములో కొకసారి సాధారణముగా ప్రతిసోమవారము సాయంకాలము 5½ గంటలకు సభలు జరుగుచున్నవి.

ఈసంఘముయొక్క పనులను రెండుశాఖలుగ విభజించవలెను. మొదటిది ప్రజలలో మద్యపానవిసర్జనభావములను వ్యాపింపజేయుట, రెండవది సాధ్యమైనంతవరకు మద్యపానదుష్పలితములను తగ్గించుట. ఈఆశయముల సాధించుటకు — పత్రికలు, కరపత్రములు, యాజిటేషనుల ద్వారా మద్యపాన దుష్పలితములను బోధించుట, ఉపన్యాసములు, ఎక్కడ జనులు త్రాగుటకు అలవాటుపడియుందురో ఆ పరిసరములనుండి వారలను ఆకర్షించుటకు క్రొత్తవినోద, విశ్రాంతిస్థానములను నిర్మించుట, బాలురు చదువుపాఠశాలలలో బాలురమనస్సులందు మద్యపానవిసర్జనముపై అభిలాష కలుగునట్లు చేయుటకై పాఠ్యములను చేర్పించుట, మద్యపాన విసర్జన ప్రచారమందు అభిమానముగల ఉపాధ్యాయులను వినియోగించుట, ఇంగ్లాండువంటి దేశములలో అవలంబించబడినట్టి నవీన విధములతో వైద్యుల మద్యపాననిరోధప్రచారమును ప్రోత్సహించుటకు సహాయమడుగుట, మద్యముల నమ్మువేళల విషయమై నియమము లేర్పరచుట, ఎక్కడ మద్యము అమ్మబడుచున్నదో మరియు త్రాగబడుచున్నదో అక్కడ ఆరోగ్యపరిస్థితులను బాగుచేయుట, మద్యపాన నిరోధమునకు తోడ్పడగలిగినటువంటి శాసనమును చేయుటకై శిఫారసు చేయుట, ప్రచారము, ఇంకను ఇక్కడ చెప్పలేనన్ని ఇతరములగు పనులను మద్యపాన నిరోధసంఘమువారు చేయవలసియుందురు. ఈపనులను చేయుటకు ఎంతో ఓపికయు పట్టుదలయు అవసరములు. ఇప్పుడు చేయవలసిన పని విపరీతముగ కల్లు త్రాగు దురభ్యాసము గలవారిస్థితి బాగుపరచుటకాదు. అసలు ముఖ్యమైనది రాబోవుతరముల వారలకు మంచి శిక్షణమిచ్చి వృద్ధికి తెచ్చుటయే. పదిమొదలు ఇరువదియేండ్లవయస్సుగల బాలబాలికలలో మద్యపానము విసర్జించదగినదను భావమును నాటగల్గినచో, మనము కొంత పెరుగు వాస్తవమునుగ పని చేసినవారమగుదుము. అసలు ఇంగ్లాండుదేశమంతటిదేటిక్కడియాదురభ్యాస విషయమునుగూర్చి పోయిన ఏకోపా మహాసంగ్రామములో మేల్కొన్నది. ఆప్పుడు ఆదేశయువకులలో కొందరు మద్యపానాభ్యాసముచే సరియైనస్థితిలో లేక యుద్ధములలో తమ పనిని సరిగా చేయలేకపోయిరి. కనుక అక్కడి ప్రభువులచే మద్యపానవిషయమునుగూర్చి ఆలోచించుటకు ఒక రాయల్ కమీషను (విచారణసంఘము) నియోగించబడెను. ఇప్పుడు ఇంగ్లాండు దేశములో 30 ఏండ్లకు పూర్వముకంటె మద్యపానము తగ్గినదని అందరును అంగీకరించుచున్నారు.

ఇప్పుడు యీమద్యపాన నిరోధసంఘము ప్రభుత్వపోషణక్రింద పని చేయుచున్నది నిజమే, కాని దీనివిధానము నిజముగా సేవనిన, ప్రజలకు తోడ్పడునట్లుండరయే. నిజముగా ప్రజలే దమపోకిరపోదరీవంటలను పట్టుకొని వేధించుచున్న మద్యపాన దురభ్యాస సమస్యను తృప్తికరముగ పరిష్కరించగలుగుదురు. తుదకు వారియందరమునకే మద్యపాన నిరోధకార్యము ఆడించుచున్నది. వారల సహాయ్యమువలననే కట్టిఫలితమేదియు కలుగజాలదు. పరియొక విధముగజూచినచో ఇదియొక సంఘోద్ధరణసంఘము. వారు ఇప్పుడు వాలంటీర్లను చేర్చుకొనుచున్నారు. ఎవరుగాని మాకు ఏదియైన క్రియచేగాని తోడ్పడదలచుచో వారలకు స్వాగతము, అతడు తనపేరును, విలాసము మున్నగు వివరములతో సహాయాధ్యక్షునికి తెలియజేసినచాలును. ఈమద్యపాన నిరోధమునకు సంబంధించ మేము చేయదలచుచున్న పనులు లెక్కలేనన్నిగలవు. కొట్టివందలకొలది దేశాభిమానులు పనిచేయుటకు చాలినంతపనిగలదు. ఇప్పుడు ఈసంఘమువారు ప్రారంభించదలచిన సర్వేయపనుల సందర్భములో ప్రారంభకార్యములను పరిష్కరించుచున్నది. తర్వాత ఈపనిలో మాకు కొంత తోడ్పడగల వాలంటీర్లు లభించబడుదురు. ఈపని హైదరాబాదు నగరములోనే కొంత జరిగినతరువాత శాఖాసంఘముల నేర్పరచదలచుచున్నారు. అయితే అందరును మాపని సంపూర్ణముగా సాంఘికసేవయని గ్రహించవలెను. మద్యపాన నిరోధమనగా యావత్తు మానవప్రపంచమునకు కంటకమైనసంబంధించినది. ఇది ఒక్కదేశమునకుమాత్రమే సంబంధించినది కాదు. ప్రతిదేశమును ఈవిషయమై శ్రద్ధతో ఆలోచించుచున్నది. జాతిసమితికూడా ఈపనిని తనపనులలలో చేర్చుకొన్నది. ఇట్లు ఈసమస్య అంతర్జాతీయమైనది. ఈ పవిత్రకార్యములో హైదరాబాదు సంస్థానము ఇతరమైన ఏదేశముకంటెను వెనుకబడకూడదు.

— —

గ్యారంటీడ్ చెట్లు,

ఎస్టేటు బుట్టలు

25	వ్యాకెట్ల పూలవిత్తనములు	2-0-0
12	,, సంగ్రహముకూరవిత్తనములు	2-0-0
16	,, స్వదేశీ ,, ,,	1-8-0

12 రకాల గులాబిమొక్కలు—
రూ 3 నుండి రూ 6 వరకు

12 రకాల క్రోటన్సు మొక్కలు—
రూ 1 నుండి రూ 6 వరకు

12 కొబ్బరిమొక్కలు రూ 6 నుండి
రూ 12 వరకు

నిమ్మ, నారింజ, జామ, దానిమ్మ, ఆపిల్, స్ట్రైన్ పిచ్, సియర్, డజను - రూ 1-8-0

ఆర్డర్లతో సగం పైకం అడ్వాన్సు పంపుడు.

ఎన్. దేవప్ప అండ్ సన్స్,
ఫ్లోరిస్టు, బెంగుళూరు సిటీ.

సహారా ఎక్స్ట్రా

SAHARA
GUARANTEED BLADE

శుభ్రమైన నున్నని క్షౌరములకొరకు సహారా ఎక్స్ట్రా బ్లేడును వాడుడు.
7 బ్లేడ్లు గల పాకెట్ వెల 4అణాలు
పోస్టుబాక్సు నం 154 బొంబాయి.

ఆంధ్రులు

స్థాపించిన

దఖన్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

[బెజవాడ.]

యందు

భీమా చేయుడు

స్త్రీపురుషులకు యొకటే కిస్తు } పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

నండూరి వెంకట కృష్ణమాచార్యులు, బి. ఏ.

1488, స్టేషన్‌రోడ్డు, హైదరాబాదు (దక్కన్).

సంస్కర్తల దెబ్బ చేదుకాదు పూర్వాచార మూఢులకు

బ్ర॥ శ్రీ॥ చింతల లింగయ్యగారి శవమునకు ఆర్యసమాజీయుల గతి

సికింద్రాబాదులో మహాంకాళీ బజారునందు ౧౩-౮-౩౬ గురువారము నాడు ప్రాతఃకాలము ౧౧ గంటలకు వైశ్యకులమున జన్మించిన లక్ష్మి లింగయ్యగారు మృతినొందిరి. సుమారు ౨౫ సంవత్సరముల క్రిందట వీరు పునర్వివాహము చేసికొని ప్రస్తుతకాలపు సంస్కర్తలకు మార్గదర్శకులై యుండిరి. ఋషి దయానంద సరస్వతిగారి ఉపదేశములన్నిటిని చక్కగా తెలిసికొని, వాటిని తమ ఆచరణలలో పెట్టుటకు ప్రయత్నించుచుండిరి, వారినెవరడిగిన అధ్యాత్మమును బోధించెడి. వారి జీవితకాలములో వారి సహాయము పొందిన మిత్రులును, స్వకులసోదరులును మరియు పౌరోహితులును వారి మృతకళేబరమునకు కృతజ్ఞత నొసంగుటకు సహించరైరి. మధ్యాహ్నము ౨ గంటలదాక వారి మృతకళేబరము వచ్చిచూచి పోవువారెల్లరిని ఆకర్షించుచుండెను. కాని ఆకళేబరము పూర్వాచార పరాయణుల మనసు కరిగింపజాలక పోయెను. ఎంతటిదౌర్భాగ్యము, ఎంత మృత్యుహిందూధర్మము ఈనాడు దొట్టుమారిపోయెను.

కాని వారి మృతకళేబరమును గౌరవించిన వారు లేకపోలేదు. వారెవరు? "స్థానిక ఆర్య సమాజము వారు మరియు ప్రేమ భూషణులగు వైశ్యసోదరులు వారందరైకమత్యముచే ప్రేమచే ఆమృతకళేబరమునకు వేదవాదిసంస్కారములను జేసిరి

"ఆచార్యప్రేత సంస్కారాత్ కోటియజ్ఞ ఫలంలభేత్" అనగా దిక్కులేని శవమునకు దహనసంస్కారము చేయుటవలన కోటియజ్ఞములు చేసినఫలమువలె గలుగునని నోటితో చెప్పుచుండు మన పూర్వాచార పరాయణులకు దానిని ఆచరణలో పెట్టునంతటి ధైర్యమును ధర్మానురాగమును లేకపోయినందులకు యెంతయు చింతిల్లవలసియున్నది.

మహాంకాళీ బజారు
సికింద్రాబాదు
౧౩-౮-౩౬

ఇట్లు
కొమ్మూ మాధవరావు
శ్రీఆంజనేయ యువజన సంఘము

సద్గురు శేషాసు దాస స్వామివారి అవతారసమాప్తి

నేను యెన్నడు స్వగృహమునుండి అన్యదేశములకు, తీర్థయాత్రలకు, సాధువులవద్దకుపోయి యెరుగనుకాను. ఆంధ్రవాణీ కీర్తించబడిన శేషాసు దాసస్వామిగారు మా తండ్రిగారి ఆహ్వానముపైన గతవత్సరము శ్రావణమాసమందు మా గ్రామమునకు దయచేసి మా స్వగృహమునందు విడిసియుండిరి. అప్పుడు మాయందు దయగలిగిన వారై మామూర్ఖత్వమును పోగొట్టుటకు శ్రీస్వామివారు పూనుకొని, మా గ్రామములో భక్తసమాజము ఏర్పాటుచేసి ప్రతినిత్యము శ్రీరామచంద్రస్వామిని భజించుటకు ఏర్పాటు చేసినారు. నాకు శ్రీరామ అష్టాక్షరిమంత్రము కటాక్షించినారు. అప్పటినుంచి నేను ఇంతవరకు శ్రీసద్గురుని తలంచుచు భగవన్నామము చేయుచున్నాను.

విశిష్టాద్వైత మతానుసారము నేను శ్రీవారి సన్నిధిని పంచసంస్కారము కొరకు యున్నని అనుకొనియుంటిని. కాని ఆటిఫలము సద్గురులనుంచి నాకు కల్గకముందే శ్రీస్వామివారు వైకుంఠధామును పొందిరమునకేగిరి. నాదురదృష్టమునకు నేనే వగచెదను.

ఇట్లు
వనం శ్రీరాం...
కోదండరామ ... సమాజపక్ష
కమలాపురం

గ్రామ సమాచారములు

రైతులకు రూ౧ చిల్లర ఇచ్చుటకు ౪ ౪ అణాల కమీషను

సాహుకారులు వ్యాపారమువదలి భూములకేగబడుట

గ్రామములో తయారగుసరకులపై గ్రామస్థులకభిమానము లేకుండుట

గుల్బర్గా, మెహరు ౭

గుల్బర్గా జిల్లాలో చేరిన అలందు అను గ్రామ పరిస్థితులు చాలా క్లిష్టముగా నుండుటచే ప్రజల కష్టములు మితిమీరిపోవుచున్నవి. వర్షములు చాలా తక్కువగా కురియుటచే వ్యవసాయపరిస్థితులు కూడా బాగుగా లేవు.

దీనికితోడు వ్యాపారములోకూడ చాలాకష్టములు సంభవించినవి, ఈగ్రామము చేతిపనులకును, పట్టుబట్టలు మరియు నెలగలచీరెలు తయారుచేయుటకును చాలా ప్రసిద్ధికెక్కినది. అయినను గ్రామవాసులకు ఇట్టి ముఖ్యపరిశ్రమపై అభిమానము లేదు. వారలు ఈగ్రామములోని వస్తువులనుకొని ఆ వస్తువులను తయారుచేయువారలకు జీవనోపాధికలిగించవలెనను అభిప్రాయముంకను వారలకుతోచలేదు. ఇట్టి పరిస్థితులుండుటచే వ్యాపారస్థులు తమవస్తువులను తీసుకొని బొంబాయి, పూనా, అలహాబాదు, అకల్ కోట మరియు షోలాపూరు మొదలగు గ్రామములకు వెళ్లినారు: వీరలు వెళ్లుటచే గ్రామములో ఒకపెద్దసంఖ్య తగ్గినది.

సాహుకారులు వ్యాపారము వదలుట

ఈగ్రామసాహుకారులు వ్యాపారమును వదలుకొని భూములకొని వ్యవసాయముపై దృష్టికలిగియున్నారు. గ్రామమువిడచిపోయినవారు పోగా ఉన్నవారలకు భోజనమునకు జరుగుట కూడా చాలాదుర్లభముగా నున్నది.

ఈగ్రామమున చాలాచోట్ల ప్రభుత్వసహాయముచే కొన్ని పాటిదొడ్లు కట్టించుటకు ఆజ్ఞ అయియుండెను. ప్రస్తుతము రెండుదొడ్లుమాత్రము కట్టబడినవి, ఇంకను అవసరమని తెలియుచున్నది.

శిస్తు చెల్లించుటలో కష్టాలు

ఈగ్రామము రైతులను మరియు ఈగ్రామముక్రింది గూడెముల రైతుల మరిశిస్తు చెల్లించునప్పుడు తహశీలులో చిల్లరచెల్లించిన తీసుకొననందున అనేకరైతులు చిల్లరను రూపాయలగా మార్చుటకు రూపాయికి ౦-౪-౦ ఎక్కువ చెల్లించుచున్నారు. పైపద్ధతివలన రైతులకు పెద్దమొత్తము నష్టము కలుగుచుండుటయేగాక కొన్నికొన్ని సమయములలో చాలా కష్టముల పాలగుచున్నారు.

వరంగల్లులో సనాతనుల పాఠశాల

హైదరాబాదు సనాతనులసభవారి ఆలోచనలు

హైదరాబాదు సనాతనధర్మసభ ఆచార్యులగు మహామహోపదేశికులగు పండిత నిత్యానంద శాస్త్రిగారు సనాతనధర్మప్రచారమునకై వరంగల్లుకు, హనుమకొండకు వెళ్లియున్నారు. పైరెండు గ్రామములలో ప్రచారము గావించియున్నారు. శ్రోతలకు అర్థమగునటుల బహువిపులముగ బోధించిరి. హైదరాబాదు సనాతనసభకు శాఖగా నొకటి ఏర్పరచనున్నారనియు, అదియునుగాక ఒక సనాతనుల పాఠశాలకూడా ఏర్పరచబోవుచున్నారనియు తెలియుచున్నది.

బీదరు జిల్లాలో అబ్కారిశాఖవారివిచారణ

బీదరు: మెహరు౪.

బీదరుజిల్లాలో చేరిన నారాయణఖేడు అబ్కారి మామిలా మద్రాసుపద్ధతిన జేయను చేయబడినది. దీనిఅమలు ౧౩౪౩ ఫ. ప్రారంభము నుండి జరుగును. నారాయణఖేడు స్థానిక ప్రముఖవ్యాపారులు నాగభరు మరియు ఆ తాలుకా గ్రామములలో చెట్ల గీయు పద్ధతికి విరుద్ధముగా చెట్లను గీయించుచున్నటులను, ఈసంవత్సరము తాలుకా అధికారులు చెట్లు లెక్కలు చేయునప్పుడు కొంత మోసము చేసినటులను, ఈతాలూకాయందు గుత్తా ఈసంవత్సరము అమరాదు సెల్లకరికే తిరిపోయినను వారేవరు లోపముగా చెట్లనుగీయించినట్లును తెలియుచున్నది. ఈమొత్తము అంశములగురించి అబ్కారీశాఖవారు విచారణ చేయబోవుచున్నారని వదంతి.

వితంతూద్వాహ శాసనము మొదలు తర్వాత ప్రథమవితంతువివాహము

ధర్మసంస్థలకు వరుని దానములు

(విలేఖరి)

ఖమ్మంమెట్టు, ౧౭ అగస్టు ౧౯౩౬

ఖమ్మంమెట్టు తాలూకాయందు పాలేరను గ్రామ సనాతన వైదిక ధర్మప్రచారక మండలి వారి యాజమాన్యమున ౧౪-౮-౩౬ వ తేది సాయంకాలమున ౭ గంటలకు తత్సంఘాధ్యక్షులగు యం. వి. ఆర్. శర్మ బి.ఏ. బిఎల్. వకీలుగారి గృహమున కుడుమూరు గ్రామ కాపురస్థులు శ్రీయుత యేటుకూరి వెంకటేశ్వర శాస్త్రి పంతులుగారికిని శ్రీమతి లక్ష్మీనరసమ్మగారికిని వివాహము శ్రీయుత గుడిపల్లి వెంకటసుబ్బయ్య శాస్త్రిగారి పౌరోహిత్యమున అతివైభవముగా జరుపబడెను. వివాహమహోత్సవమునకు పలువురు స్థానిక ప్రముఖులును తదితర గ్రామవాస్తవ్యులును అగు మ.రా.శ్రీ కొణకంచి చక్రధరరావుగారు. యం రామగోవిందశర్మగారు, ఖమ్మం సభాపతిగు యాతవాకిళ్ల నారాయణరావు, పెడిపల్లి హనుమయ్య చౌదరి మున్నగువారలు ఆరుదెంచి వధూవరుల నాశీర్వదించిరి. తెనాలి నుండి వి. వి. యస్. సభాకార్యదర్శిగారగు శేషగిరిరావు పంతులుగారు స్వయముగా వచ్చి వివాహమును జయప్రదముగ నెరవేర్చిరి. వివాహకాలమందు వరుడిచే తెనాలి హిందూవితంతు శరణాలయమునకు రు ౧౧ లున్ను ఖమ్మం హరిజన పాఠశాలకు రు ౫ లున్ను హైదరాబాదు ఉన్నత బాలికా పాఠశాలకు రు ౫ లున్ను విరాళమొసగబడెను. భోజనానంతరము వధూవరుల మెరవణియు జరిగెను. [illegible] ... వధూవరుల ఛాయాచిత్రము తీయబడెను. మహాన విజాందోరతనమువారి కొనసాగినపడిన వితంతువివాహ శాసనము ననుసరించి నిది ప్రథమవితంతువివాహమనియు...

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

ఈ సంవత్సరము బ్యాంకుయొక్క 1911-1936 సిల్వరుజూబిలీ జరుగును. 25 సంవత్సరములు అభివృద్ధికరముగు బ్యాంకింగు మ. ఘ. వ. నిజాము రాష్ట్రములోని బ్రాంచీలు హైదరాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, సేలూ, రాయచూరు, లాతూరు, వరంగల్

ఇతర బ్రాంచీలు:—ఆగ్రా, అహమదాబాదు, అమృతసర్, కలకత్తా, ... ఛ్వాన్, కోయంబత్తూరు, ఢిల్లీ, డక్కా, యెర్నాకులం, గోరఖపూరు, హాపూరు, హైదరాబాదు (సింధు) జాంనగరు, కరాచి, లాహోరు, లక్నో, లాయల్ పూరు, మద్రాసు, ... నారాయణగంజ్, పాట్నా, రంగూన్, షోలాపూరు, సుక్కూరు, సర్గోధా, సూరత్—

యివిగాక దగ్గిరదగ్గిర 50 పలుఆఫీసులు, పేఆఫీసులు యిండియా మొత్తముమీద యున్నవి దక్షిణయిండియా సెంటరులలో 40 ఏజన్సీ యేర్పాట్లున్నవి. అన్ని విధముల నైన బ్యాంకు పనులు జరుపబడును.

ఇ. థామస్
ఏజంటు, హైదరాబాదు (దక్కను)

తిరుణాలలో జూదము నిషేధించబడుట

ప్రభుత్వాజ్ఞ

(విలేఖరి)

కోటిరెడ్డిపల్లె: ౯-౧౧-౪౯.

ఈ గ్రామము మహబూబునగర్ తాలూకా కు సంబంధించి, మహబూబునగర్ నుండి ౧౬ మైళ్ల దూరమున భాటపైనయున్నది. ఈ సంవత్సరము తిరుణాల ప్రతిసంవత్సరమువలెనే శ్రావణబహుళ ౧౩ శనివారము నాడు జరిగినది. జూదము ఆటలకు ప్రభుత్వమువారు అనుమతించనందున ఈ సంవత్సరము జూదము దుకాణాలు పెట్టబడలేదు. దీనిచే బీదవారలకు కొద్దిగ నష్టము జరిగినటుల తెలుపవచ్చును. వర్షములు కురియుటచే జనసంఖ్య ఎక్కువ వచ్చియుండలేదు. ఎక్కువప్రదర్శనములుకూడ జరుగలేదు.

విద్యాశాఖ మొహతెమీం రాక

(స్వ. వి.)

కందూరు: ౧౯-౧౧-౧౩౪౯ ఫ.

కందూరు: ఈ గ్రామము మహబూబునగర్ తాలూకాలో చేరినది. దీనిజనసంఖ్య సుమారు ౨౫౦౦ యుండవచ్చును. గ్రామములో బాటలు పరిశుభ్రముగాలేవు. చాపుడి పురాతనమైయున్నది భావులు మరమతు కానలసియున్నవి

గ్రామములో ప్రాథమిక బాలుర పాఠశాల గలదు అందులో ముగ్గురు ఉపాధ్యాయులు ౧౦౦ మంది బాలురు కలరు. దీనిపరిశీలన నిమిత్తమై విద్యాశాఖ మొహతెమీం అగు మౌల్వీ సయ్యదుమహమ్మదు అలీసాహెబు దయచేసియుండిరి గ్రామము సమీపమున సుమారు ౪ ఫర్లాంగుల దూరమున పురాతనము రామస్వామి యు గలదు అచ్చట ప్రతిసంవత్సరము ఫాల్గుణ శుద్ధ ౧౫ కొని ౧౫ దినములవరకు తిరునాళ్ళు జరుగుచుండును గ్రామములో బీదవారున్నట్లు కనబడుచున్నారు

బాదు తాలూకాకు రూ ౪౦ వేలు

రజతోత్సవ నిధి వసూలు

ఆదిలాబాదు ౯ వి ౧౩౪౯.

నిజాం ప్రభువుగారి రజతోత్సవనిధి కొరకు ఇక్కడి తహశీల్దారుగారి కృషిచే రైతుల నుండి వసూలు చేయబడిన రొక్కము సంఖ్య ౪౧ వేలు అయినటుల తెలియుచున్నది ఈ ద్రవ్యము వ్యయపరచి ఆదిలాబాదు మొదలగుస్థలములలో గవాదారిఖానములు, పంచపీఠ లు(గంజా)లు, ఉద్యానవనము [పార్కులు] రజతోత్సవ చిహ్నముగా ఏర్పరతురని తెలియుచున్నది

చీతాపురములో రాళ్లగనులు

కోర్టుఆఫు వార్డ్సు అధికారి పరిశీలించుట

చీతాపురము ౭ మెహరు:-

కోర్టుఆఫు వార్డ్సు అధికారిగారు [నాజం] —అబ్దుసలాం హైదరు సాయంత్రమువాడి [జంక్షన్] లో దిగి చీతాపురపు ఎస్టేటు వారి వాహనములో వెడలిరి. పిదప చీతాపురము తాలూకాలో చేరిన మాల్ఖేడు అను గ్రామమువద్ద ఒప్పుగానున్న రాళ్లగనులు పరిశీలించుటకు దయచేసినటుల తెలియుచున్నది. వాడుతుదయము గనులు మరియు గ్రామమును పరిశీలించి ౧౧గం.ల మెయిలు [రైలు]లో గురుగుంట అను గ్రామము చేరి, అక్కడ ఒక భూమిని వీక్షించి ౧-౩౦గం.ల రైలులో తిరిగి చీతాపురం విచ్చేసిరి. సాయంత్రం ౫.గం.లకు వ్యయశాసనము, వైద్యశాల రెండవ తాలుక్దారుగారి ఆఫీసు [డివిజను]. బాలికల పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, మార్కెట్టు, పతనాలయము, మరియు రసుల్ శాఖవారి పోష్టు గృహము పరిశీలించిరి. ౩౦ వ మెహరు ౧౩౪౯ ఫ. రోజ నాగావి అను గ్రామముకు వెళ్లి, గ్రామమును, అక్కడ నూతనముగా తయారుచేసిన రోడ్డును పరిశీలించిరి. పరిశీలన సమయమున ఇంజనీరు గారు, రెండవ తాలుక్దారు [డివిజన్ ఆఫీసరు]గారు మరియు ఓవరుసీర్ గారు వెంటనుండిరి. ౯౦౧-౩౦ల రైలులో నగరము చేరిరి.

సుంకముశాఖ మొహతెమీముగారు కూడా ఈ గ్రామము పరిశీలన కొరకు వచ్చియుండిరి. ఈ గ్రామమునుండి గుల్బర్గా వెళ్లియున్నారు, ఒకే రాజాదు మండలాధికారుగారు సెలవుపై వెళ్లుటచే చీతాపూరు తహశీల్దారు అగు సాహిబు మహమ్మదలీగారు తాత్కాలికముగా మండలాధికారిగా పని చేయుచున్నారు.

రిజిష్ట్రేషన్ ఇన్స్పెక్టరు అగు మౌల్వీ ఇఖ్తెదార్ గారు ఈ గ్రామమునకు ౨౫ వ మెహరు నాడు వచ్చియుండిరి. ఇక్కడ ఆఫీసులు పరిశీలించి ౨౬ వ మెహరున తిరిగి వెళ్లినారు.

వీధుల పేరు వ్రాయబడి పాతిన చెక్కలపై అక్షరాలు స్పష్టముగా కనుపించుటలేదు.

వర్షములు లేమిచే రైతుల చింత

మహబూబునగర వార్తలు

(స్వ. వి.)

మహబూబునగరు: ౯-౧౧ ౪౯ ఫ.

ఈ సంవత్సరము వర్షాకాలము మొదలుకొని ఇంతవరకు నమ్మకమైన వర్షము కురియలేదు. రైతులు విచారపడుచున్నారు.

గ్రామములో బాటలు పరిశుభ్రముగా నున్నవి.

మౌల్వీ సయ్యదు నజీబు అలి (మహబూబునగర జిల్లా లోకల్ ఫండు మొహతెమీము) గారు పర్భని జిల్లాకు మార్చబడిరి. వారు ఇచ్చటికి ౧-౨-౪౯ ఫ. నాడు వచ్చియుండిరి. వీరి కాలములో ఇక్కడ అవసరమైన పనులు వేగముగా జరిగియుండెను.

స్థానిక వార్తలు

నిజాంరాష్ట్రములో ఉర్దూమాహాత్మ్యము

మీర్జా అలియార్ ఖానుగారిచే ఉస్మానియా విద్యాపీఠప్రశంస

బ్రాడ్ కాస్టు ఉపన్యాసము

మన నూతన నిజాం ప్రభుత్వ రాజ్యాంగవిషయశాఖ కార్యదర్శియు, ప్రకటన శాఖాధికారియు నగు మిర్జాఅలియార్ ఖాన్, బి.ఏ [ఆక్సన్]గారు ౭ మెహరు ౧౩౫౯ ఫ బుధవారమునాడు రాత్రి హైదరాబాదు బ్రాడ్ కాస్టింగుస్టేషనులో "ఉస్మానియా విద్యాపీఠము"ను గురించి ఉపన్యసించిరి ఉపన్యాసము మొదట ఉర్దూలో చెప్పబడెను. తర్వాత ఇంగ్లీషులో చెప్పబడెను. ఈ ఉపన్యాసమును నగరోద్యానములోని ప్రజలువినుటకై బ్రాడ్ కాస్టింగుశాఖవారు ప్రత్యేకముగ ఒక బండిలో వినికరమును అమర్చి అచోటికి పంపియుండిరి.

అలియార్ ఖాన్ గారు మొదట సంక్షిప్తముగా ఉస్మానియాపీఠము నిజాంరాష్ట్రములో ఉన్నతవిద్యకును, సాంకేతికవిద్యకును సౌకర్యములను వృద్ధిచేయుటకై చేసినయత్నములను వర్ణించిరి. అవిద్యాపీఠపు తర్జుమాశాఖ చేసినపని నిపొగడి, ఇట్లుచెప్పిరి, "హిందూస్థానీలో బోధచేయుటచే ఉస్మానియా విద్యాపీఠపు విద్యార్థులువారలకు నేర్పబడానిని ఇంకను బాగుగా జీర్ణము చేసికొనుటయేగాక, ఎక్కువతెలివిని, భాషణశక్తిని గలిగియున్నారు" వారింకను ఇట్లుచెప్పిరి.

"ఉర్దూలేక హిందూస్థాని ఇప్పుడు ఈరాజ్యములో రాజభాషమాత్రమే గాక భిన్నరాష్ట్రముల సాంఘికసమాగమమునకు తోడ్పడుబంధమైయున్నది. అట్టిభాషలో విద్యబోధించు ఏర్పాటుచేయుటచే ఉస్మానియా విద్యాపీఠమువారు విద్యాభివృద్ధికి అపరిమితమైన అవకాశమును కలిగించి. ఏకభాషయున్న నేగాని విలు ప్రజాలని ఐక్యతను కోటకట్టినవారైనారు"

"హిందూస్థాని ఈసంస్థానమునకు సామాన్యభాషయగుటయేగాక అఖిలభారత దేశమునకును సామాన్యభాషగా నుండదగినదియు ఒకరాష్ట్రమువారు ఇంకొకరాష్ట్రమువారితో కలిసిమాట్లాడు సౌకర్యము కలిగించునదియునై యుండుటచేకూడ హిందూస్థానీని అవలంబించియుండుట యుక్తమని చెప్పవచ్చును మరియు రెండు గొప్పజాతులు ఒకరినొకరు అర్థముచేసికొనుటకై చేసికొన్న నిశ్చయము ఈభాషను ఆధారమైయుండుట మరియొక విశేషము. ఇతరభాషలు మాతృభాషలు గాగల విద్యార్థులకు ఉర్దూ ప్రవేశమునకు ఎట్టికష్టము లేదు. వారలు ఉర్దూమాట్లాడు విద్యార్థులతో పోటీలో ఓడిపోవుచుండుట యేగాక అనేకవిషయములలో గొప్పపేరు పొందుచున్నారు."

అధునిక కాలభాష కొకదానిని నేర్చుకొనకపోవుటవలన కలుగు నష్టమునుగాని హిందూస్థానీని అవలంబించుటచే కలుగలేదు. ఇంగ్లీషునిర్బంధభాషగా నేర్పబడుచున్నది. "తమ విద్యాగతయు ఇంగ్లీషుద్వారానే నేర్చుకొనవలయు కొద్దిమందికి గాను ఫస్టుగ్రేడు కాలేజి ఒకటియున్నది.

ఉస్మానియా విద్యాపీఠము సామాన్యభాషని అఖిలభారత దేశమునకు సన్నిహితునిగ జేయుచు, అతనిదృష్టికి స్థానికభాషల హద్దులవెలుపలి ప్రపంచమును చూపుచు, అవసరమైనంతవరకు బైటిదేశములలో అధునిక భావములతో సంబంధమును ఏర్పరచినది—అని అలీయార్ ఖాన్ గారు చెప్పిరి.

సూఫీ మతమునకును హిందూమతమునకును పోలిక

భవిష్యత్తుకు సూఫీలనే నమ్ముకొనవలసియున్నది

డాక్టరు హ్యూంగారి ఉపన్యాసము

హైదరాబాదు వై. యం. సి. ఏ. [యువజన క్రైస్తవసంఘము] యొక్క యాజమాన్యమున గత ౧౦ ఆగస్టు సోమవారమునాడు సాయంకాలము ౬-౪ గంటలకు లాహోరునుండివచ్చిన డాక్టర్ హ్యూంగారు ప్రాచీనకాలములో "ఇస్లాం వేదాంతము"నుగురించి ఉపన్యసించిన సందర్భమున చెప్పినకొన్ని విషయములు మనోహరముగనున్నవి.

అత్మభగవంతునితో ఐక్యముపొందు భావనయే అన్నిమతములకు మూలము ఇస్లాంమతములో అట్టిది ౮వ శతాబ్దిలో ప్రారంభమై ౧౧వ శతాబ్దివరకు వెలసెను. ఇస్లామివేదాంతులను అబుబేకరును తమ మూలపురుషునిగ నెంతురు క్రీ.శ. సుమారు ౮౦౦ సం॥లో సూఫీమతము పుట్టెను. అరబ్బీభాషలో సూఫీఅనగా కంబళి గుడ్డ కానినివారలు ధరించుటచే కాబోలు వారలాపేరు వచ్చెను.

పిదప ఆ ఉపన్యాసకుడు సూఫీలకును హిందూతత్వవేత్తలకును పోలికచెప్పెను ఇబ్రహిం బెన్ ఆడం అను నతడు గౌతమబుద్ధునివలెనే రాజకుమారుడు అతడు వేటకుపోయినపుడు ఏకొ ఒక అకాశవాణి "నీవిందుకే పుట్టినది?" అని వినపడెను. అందుపై అతడు రాజ్యమువదలి సన్యాసియయ్యెను. బినియాద్ చరిత్ర వాల్మీకి చరిత్రవలెనుండును. ఇతడును బాటసారులను పీడించుచుండు కిరాతకుడు. అతడొకరోజు తనభార్యకొరకై గోడ నెక్కుచుండగా ఒకరాముమంత్రము వినపడెను. దానితో అతడు సన్యాసియాయెను.

ఇస్లాం వేదాంతములో ఇండియా, పర్షియా, ఈజిప్టు, సిరియాముస్నగు అనేకదేశముల వేదాంతముల లక్షణములుగలవు.

ఇట్లేఇంకను సూఫీమత చరిత్రను సూఫీమత విభాగములను చెప్పుకొనుచుపోయి, ఉపన్యాసకుడు ప్రస్తుత ప్రపంచమందు ఎటుచూచినను భయానుమానములు పీడించుచున్నవనియు, ఇట్టిస్థితిలో ఈవేదాంతులే వివిధజాతి మతములకు భ్రాతృజాతృత్వము కల్పించగల్గుదురనియు చెప్పెను. ఈఉపన్యాసమునకు అధ్యక్షతవహించియుండిన నవాబ్ నాజర్ యార్ జంగ్ బహదరుగారు మహమ్మదు మతప్రవక్తను, ఖలీఫాలను ప్రశంసించి తుదకు తన అభిప్రాయములో నిజమైనయోగము మానవసేవద్వారా భగవంతుని ఆరాధించుటయందే గలదని చెప్పి ముగించిరి.

ఉద్యోగ విషయములు

పురపాలక సంఘాధ్యక్షులగు నవాబు జైన్ యారుజంగు బహద్దరుగారు తమశాఖ కార్యములతో పాటు ఉస్మానియా విద్యాపీఠభవనపు శిల్పపనులనుకూడా నెరవేర్చుచున్నందున వీరికి నెల ౧కి రు. ౫౦౦లు అదనముగ ఇచ్చుటకు ప్రభువుగారు అనుమతినిచ్చిరి.

తీర్థయాత్రకు పోవుటకై జాగీర్దారుకు ప్రభుత్వమువారి అనుజ్ఞ

జాగీర్దారులగు మౌల్వీసయ్యదు హైదరఅలీఖాన్ గారు పుణ్యస్థలముల యాత్రకు వెళ్లుటకై సెలవుకోరినందున భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారు అనుజ్ఞ ఒసగినటుల తెలియుచున్నది.

హైద్రాబాదు కో-ఆపరేటివు బ్యాంకు లిమిటెడు వార్షికసభ

౭ మెహరు ౧౩౫౯ఫ. రోజు సాయంత్రము పైసంఘ వార్షికసభ మౌల్వీమహమ్మదు లియాఖతుల్లా హెచ్. సి. యస్. గారి అధ్యక్షతన సమావేశమయినది. ప్రభుత్వసహకారశాఖ అధ్యక్షులగు మౌల్వీ ఫజలుల్లాగారును, సంఘోద్యోగులును హాజరైరి.

సభ ప్రారంభించుటకు ముందు సభాధ్యక్షులు సంఘాభివృద్ధినిగురించి క్లుప్తముగా ఉపన్యసించిరి. తర్వాత సంఘకార్యదర్శియగు మౌల్వీ అహమదు మొయినుద్దీన్ [ఖాద్రీ]గారు ౧౩౫౮ ఫసలీ వార్షికనివేదిక చదివిరి. నివేదిక ఏకగ్రీవముగా అంగీకరింపబడెను. ఈ బ్యాంకువారు తమ భాగస్థులకు నూటికి ౯౩-౦-౦లచొప్పున లాభము ఇచ్చుటకు ప్రకటించిరి. తదనంతరము ఈదిగువప్రకారము అధికారవర్గపు ఎన్నికలు జరిగినవి

౧. మౌల్వీ లియాఖతుల్లా హెచ్. సి యస్. గారు అధ్యక్షుడు, ౨. రాయిమనోహర్ లాలు [జాగీర్దారు,]గారు ఉపాధ్యక్షుడు, ౩. రాజాకిషన్ దాసుగారు గౌరవకార్యదర్శి. ౪ మౌల్వీ అహమదు మొయినుద్దీన్ [ఖాద్రీ] గారు సహాయ కార్యదర్శి

తర్వాత సభాధ్యక్షులవారు బ్యాంకుయొక్క అభివృద్ధినిగురించి ముచ్చటించుచు, ముందుకుకూడా బ్యాంకువారి వృద్ధి తేగలరని నమ్ముచున్నానని తమ ఉపన్యాసము ముగించిరి. సభ ముగిసెను.

మోతీమహాలు దుర్ఘటన


విచారణ ఉపసంఘమునకై పురపాలక సంఘమువారి చర్చలు

మోతీమహాలు దురంతవిచారణకొరకు ఇదివరకు ప్రభుత్వముచే ఏర్పరుచబడి నివేదికనర్పించిన కమిషన్ గాక పురపాలకసంఘమువారును ఇదేవిషయ విచారణకు ఒకఉపసంఘము నేర్పరచుటకై ౮ ౬ మెహరు ౧౩౫౯ ఫ. రోజుఉదయము ౧౦. ౩౪ నుండి ౧౦. ౯౪లవరకు ఆలోచనలు చేసిరి.

మౌల్వీఅబ్దుల్ వాహిదుగారు అధ్యక్షత వహించిరి. పురపాలక సంఘాధ్యక్షులగు నవాబు జైన్ యారుజంగు బహదరుగారు తాము వ్రాసియుంచిన కొన్ని అంశములు చదివివినిపించిరి సారాంశమిది:—

"హైద్రాబాదు నగరపు ఫౌజ్దారి న్యాయస్థానమువారు ఈదురంతమునుండి పుట్టిన అభియోగముల విచారణచేయబూనిరి. కాని ప్రభువుగారు ప్రత్యేక విచారణసంఘము ఏర్పడవలెనని సెలవిచ్చినందున సంఘమేర్పడి, "అగ్ని ఎట్లుతగులుకొనెను? నిప్పుచల్లార్చు యంత్రముచే సహాయములభించినదా? సినిమాభవన నిర్మాణమునకు ఏసంవత్సరమున అనుమతిఇవ్వబడినది? ఎన్ని ప్రాణనష్టములుకలిగినవి" అను అంశములను విచారణచేసి, తన అభిప్రాయములతో ప్రభువుగారివద్దకు పంపించియుండెను. కావున ఫౌజ్దారి న్యాయస్థానమువారు విచారణ జరుపలేదు, కనుక మనముమరల విచారణ ఉపసంఘమేర్పరుపవలసిన అవసరముకూడలేదు". తర్వాత ఉపాధ్యక్షులవారు ఈ అభిప్రాయమునే బలపరచిరి. మౌల్వీమీరు అమరుల్లా సిద్దిఖీగారు "దురంతమునకు కారణమేమి, కారకులెవరయని దృఢముగా తేలుటకు ఉపసంఘ మేర్పడవలెనని" తమఅభిప్రాయము తెల్పిరి. శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు "అనుమానములేకుండ పూర్తిగా ప్రత్యేక విచారణసంఘము విచారించి, తననివేదికను ప్రభువుగారిసముఖమునకు పంపియున్నారనియు, దానిపై ప్రభువుగారు నెరవేర్చుటలో వెనుకముందులుండవనుఅభిప్రాయమును తెల్పుచు, "యంత్రపుఏర్పాట్లు చాలా పంస్కృ...వనియు నంద గజములు త్రాళ్లుతెప్పి కొలమైనను వాటినివాడుకలోకి తేలేక కొన్ని కట్టెనట్టములను తెప్పించియుండిరి. ...ని వాటినికూడా ఉపయోగమునకు తేలేదనియు, రెండుసంవత్సరముల క్రింద తెప్పించినను నిప్పుచల్లార్చుజవానుల దుస్తులు ఇంతవరకు వారలకు ఇవ్వలేదనియు, తెప్పించిన టుక్కీ-టోపీలు ఫైర్ బ్రిగేడుస్టోరులో పడియున్నవిగాని జవానులకు ఇచ్చియుండలేదనియు క్రొత్తనీళ్లపైపులువున్నను మోతీమహాలు దురంతపు సమయమున వాడుకలోకి తేలేదనియు, ప్రాతపైపుల లోనీళ్లు దురంతసమయమున రోడ్డుమీద పడుటయేగాని లాభకారిగనుండ లేదనియు, ఇదియునుగాక బాగుచేయుటకు వర్కుషాపునకు తీసుకపోయిన రెండవ ఫైరు బ్రిగేడు ఇంజను ఇంతవరకు వచ్చియుండలేదనియు, ఈఅంశముల విచారణసల్పుటకు ఉపసంఘము ఏర్పరచుట ముఖ్యమనియు సూచించిరి.

పురపాలకసంఘమువారు దురంతము జరిగిన నిన్నొకరి కొన్ని అంశములను వ్రాసికొనియుంచిరి. అవిఏవన:—"మోతీమహాలు సినిమాభవన నిర్మాణమునకు అనుజ్ఞఇచ్చినప్పుడు ప్రభుత్వమువారు, అపదసమయములలో ప్రేక్షకులు తమ ప్రాణము రక్షించుకొనుటకు వీలగుత్రోవలు గలవా అనువిషయమున శ్రద్ధగైకొని యుండలేదు. గ్యాలరీనిమరియు దాని పైభాగమునను మంచికట్టడములు కట్టబడకయు కట్టెలతో నిర్మించినారు. నిప్పుచల్లార్చుయంత్రము, స్టేషనుదురంతస్థలమునకు చేరుటకు ఎంతకాలమవసరమో అంతకంటె ఆలస్యముగా చేరినది. వీటికిప్రత్యుత్తరముగా సంఘాధ్యక్షులవారు, ప్రభువుగారివద్దకు పంపించిననివేదికను తెప్పించి ఉత్తరప్రత్యుత్తరము జరుపుట మంచిదనుచుండిరి.



...విష్ణుచల్లారెడ్డి యుం తమయొక్క సంస్థాపనము మనశాఖనుండి విడిపోవునంతవరకు మన మనివార్యము చేయు హక్కు కలదు. విష్ణుచల్లారెడ్డి యంత్రశాఖవారు తమకర్తవ్యము నెరవేర్చు రా లేదా? తమకర్తవ్యము నెరవేర్పక పొరపాట్లు అలక్ష్యము జరిగినయెడల తేలపడిన తగినఫల మనుభవింపవలసి యుండును మనము పైఅంశములపై శ్రద్ధగొనక ఉన్న ఎడల మన సంఘము తనకర్తవ్యమును నెరవేర్పలేదని వింటారో పడతప్పను. మనము ఉపసంఘము ఏర్పాటు చేసి విచారణజరుపుటలో ఇదివరకు జరిగినవిచారణను సమ్మతింపకపోవుటగాని లేకదానికి భిన్నముగా ప్రభుత్వఆజ్ఞలో ఆటంకములు కల్గించుటగాని అభిప్రాయము కాదు. విష్ణుచల్లారెడ్డి యంత్రము రక్షకశాఖవారి పరమైనట్టివచో మనమేమియు చేయవీలులేదు: కాని పోలీసు విచారణసంఘము నివేదికయొక్క అభిప్రాయములో పురపాలకసంఘమువారు తమ కర్తవ్యము నెరవేర్పకుండుట సంఘవిరుద్ధమవును అని మౌల్వీఅబ్దుల్ హసన్ సయ్యదలీ గారు చెప్పిరి.

తర్వాత శ్రీయుత వామనరావు నాయకుగారు, విష్ణుచల్లారెడ్డివారి తప్పులేదని దృఢముగ్గ కము సంఘాధ్యక్షులవారికి కలదో లేదో తెలుసుకొన గోరుచున్నాననియు, విష్ణుచల్లారెడ్డివారి తప్పుగా తోచిన బాధ్యులెవరో తెలిసికొనగోరుచున్నాననియు నడిగిరి. ప్రత్యుత్తరముగా, "విష్ణుచల్లారెడ్డివారి దోషమేమియులేదు. ౧౯౩౦,౧౫ వ తేది విష్ణుఅంటుకొనినది, ౧౭-౩౦ వ తేదీ చల్లారెడ్డియంత్రము చేరినది. ఈలోపల ఎంత ప్రమాదము జరిగినదో దానిసంతము నివేదిక నా వద్దకలదు ఉపసంఘమేర్పరచి విచారణ సలుపవలెనన్నచో జరుగుచున్నందున నేను అదినేకను బయటపెట్టలేదు."అని సంఘాధ్యక్షులు గారు వ్రాసిరి.

తర్వాత శ్రీయుత రామకృష్ణరావుగారు [illegible] తమఅభిప్రాయము మార్పుకవలదమున తెలిపియుండిరి. [illegible] అధ్యక్షులవారివివేదిక [illegible] [illegible] సమావేశంగుటకు తీర్మానింపబడు [illegible] అధ్యక్షులవారు [illegible] నివేదిక [illegible] [illegible] [illegible] సంఘము జరిపినను [illegible] హక్కులు [illegible] విచారణచేయు హక్కు [illegible] సంఘమువారు విష్ణుచల్లారెడ్డి [illegible] రక్షకశాఖవారి పరమైనట్టివచో తమఅభిప్రాయము నిచ్చినారు, కాని, పురపాలకసంఘమువారి అభిప్రాయములలో ఏకీభవించుటాలదు" సంఘాధ్యక్షులవారు ప్రత్యుత్తరముగా, "నేను అనేకసారులు పోలీసువిచారణయందునివేదిక తయారుచేయుటలో [illegible] నియోగించితి. కాబట్టి నానివేదిక సంఘమునకు చేయుటలో ఆలస్యము జరిగినది. నేనిప్పుడు దానిని దాఖలు చేయుటకు సంసిద్ధుడనై యున్నాను." అనిరి.

తర్వాత సభాధ్యక్షులవారు, ఉపసంఘమేర్పాటు చేయుటయా లేక సంఘాధ్యక్షులగారి నివేదికను తెప్పించుటయా అనుసమస్యపై ఓటుతీసుకొనిరి. ఓటులో సంఘాధ్యక్షులవారి నివేదిక తెప్పించుటయే నిశ్చితమాయెను. ఆనివేదికను రాబోవు సమావేశమునకు తెప్పించుటకు తీర్మానించిరి.

[illegible] సంవత్సరములనాటి ఉత్తరములు

[illegible]

నిజాంరాష్ట్రాంధ్ర వైశ్యసంఘస్థాపన

ఆంధ్రవైశ్యసోదరుల సమావేశములో ఆలోచనలు

ఈ మెహరు నెల [౧౩౪౦ ఫ.] ౧౧వ తేది సోమవారమునాడు సాయంకాలము హైదరాబాదు నగరములోని ఆంధ్రవైశ్యసోదరులు తమ విద్యావిజ్ఞానాభివృద్ధిమార్గములనుగురించి ఆలోచించుటకై శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయములో సమావేశమైరి. ఈసభకు సుమారు అరువది డెబ్బదిమంది వైశ్యులు వచ్చియుండవచ్చును. అందరును హైదరాబాదు నగరమువారేగాక, సికిందరాబాదునుండి ఒకరును తిరుమలగిరినుంచి ఆరేడుగురు వచ్చియుండిరి.

ప్రార్థనానంతరము అధ్యక్షుని ప్రణాళిక అధ్యక్షతవహించిన శ్రీయుత తేలుకుంట వెంకటేశ్వరరావుగారు వ్యర్థప్రలాపములులేని, రమ్యమైన, సంక్షిప్తముగా ప్రసంగించిన ఆంధ్రోపన్యాసములో ప్రస్తుత నిజాంరాష్ట్రమందలి ఆంధ్రవైశ్యులయొక్క దౌర్బల్యమునువర్ణించి, ఆదౌర్బల్యమునకు విద్యావిహీనతయు, సంఘటన చేసుకొనుటకై లేకుండుటయు కారణములనిచెప్పి; వైశ్యులకొకసంఘమును సంఘముపక్షాన నొకగ్రంథాలయమును ప్రస్తుతముఖ్యస్థానాలలో స్థాపించుటఅవసరమనియు, ఇట్టివైశ్య స్త్రీపురుషులకు వేర్వేరుగావిద్యాలయములను స్థాపించవలసియున్నదనియు, తర్వాతక్రమముగా జిల్లాలలో ఈ సంఘమునకు శాఖలనేర్పరచుటయున్నదనివిషయములనాలోచించ వలెననియు, ఈప్రస్తుత ముఖ్యావసరములను సాధించువిషయమై ఆలోచించుటకై త్వరలో ఒక వైశ్యసోదర సమావేశమును జరుపవలెననియు, ఒక ప్రణాళికను సభాసదులకు సూచించిరి. దానిపై సభాసదులు పూర్తిగా చర్చించి [illegible] చేసికొనవచ్చుననిరి.

అధ్యక్షునిదక్షత

హైకోర్టు న్యాయవాదులగు వీరు తెలుగు భాషలో ముందుగ నేదియు కాగితముపై వ్రాసికొనిరాకయే, తెలుగుభాషలో అతిస్వచ్ఛముగను, అనర్గళముగను ఉపన్యసించియుండుటయు, విద్యయొక్క ప్రయోజనములను గూర్చి పూర్వులశ్లోకములను పద్యములను వీరు వుదాహరించి సమయానుసారముగా చేయుట. విద్యయెట్లు జనసమూహము యొక్క యుక్తముగ ప్రహేయమగు మనస్సునకు [illegible] బోధించి, [illegible] కాకున్నను ప్రస్తుతసభలకు చాలినట్టుపనికొను కొర్యప్రణాళికను చూపించి ప్రధానులవిపించి నాయకత్వమునకెంతయు తగినవారని అనాయాసముగ [illegible] వర్తించియుండుట ఈసభయందు మొదట ఆకర్షించిన విషయము.

సభయంతయు ముగిసినతర్వాత సభకువచ్చియుండిన నిజాంరాష్ట్రాంధ్ర మహాసభాధ్యక్షులగు మాడపాటి హనుమంతరావుగారు తాము మొదట అనుకొనియుండనంత ఉత్సాహకరముగను, జయప్రదముగను జరిగినందుకు ఉత్సాహపూరితులై అధ్యక్షులవారితో "ఏమండీ మీరు ఉర్దూపూరితమైన వచ్చిరాని తెలుగులో ఏదో దీర్ఘోపన్యాసము చేయుదురనుకొంటిని. కానిఇపుడు మీరు తెలుగులో చాల సుఖముగ ఉపన్యసించగలవారనియు, పోలీసు మాటలు లేక ప్రయోగవాక్యములనే చేప్పవారనియు తేలినది" అని చెప్పిరి.

క్రొత్తసూచనలు

తర్వాత ఉపన్యాసము చేసినవారల్లో ఒక్క పాంపాటి విఠల్ (హైకోర్టువకీలు)గారు తప్ప తక్కినవారందరును కాగితములపై ఎక్కుడనేదియు వ్రాసికొనివచ్చి చదివినవారలుగాక సమయస్ఫూర్తిగా తెలుగుభాషలో మాట్లాడగల [illegible] [illegible] అధ్యక్షుని ప్రణాళికలో [illegible] [illegible] [illegible]

...కరించిరి. ఆట్టి క్రొత్తసూచనలలో శ్రీయుత అకుల రాజయ్యగుప్తగారిది కొంత గమనించదగినది. ఒకటిరెండు, వైశ్యవిద్యార్థ వైశ్యసంఘ వసతులనుబట్టి నిర్ణయించవలెనని సూచించుచు, అందరును గొఱ్ఱెదాటుగా బి.ఏ. ఎం.ఏ. విద్యలకే ప్రాకులాడుట వ్యర్థమును, వినష్టోగదిదోషభూయిష్ఠమునవియు, కనుక ఎవరుగాని స్వయముగా (ప్రభుత్వమువారి ఉద్యోగములేకరియును అగంతబుద్ధిలేక) జీవించుటకు శక్తినిచ్చువిద్యను నేర్చుకొనదగునవియు, అంతేగాక విద్యావిధానముపూర్తిగా పాశ్చాత్యపద్ధతియనుకరణమాత్రముగాక జాతీయలక్షణముల పోషించునదైగురుకులపద్ధతిని ఉండుట శ్రేష్ఠమనిరి.

ఇంతకంటెను విలువగలసూచన ఏమనగా వైశ్యులలో విద్యాభివృద్ధి యగుటకువారు చెప్పిన ఒకపద్ధతి ఇపుడు వైశ్యులు విద్యయెడ ఉపేక్షవహించుచు, పరకులకు విద్యయొందుకనితల చుతత్వమును తక్కించుకొనినవారలై తమకొమారులకు పరులను నిర్ణయించుకొను విషయములో కూడ ధనమునే ప్రధానముగపెట్టుకొని విద్యను అప్రధానముగ జూచుచున్నారు. పెండ్లియగుటకుకూడ అవసరముకానివిద్యను ఎవరు నేర్చుకొందురు? కావున ప్రతికన్యతండ్రియు విద్యావంతునే ఖండితముగ వరునిగనిర్ణయించుకొను ఆచారమేర్పడిన, వైశ్యులలో విద్యతక్షణ వ్యాపించగలదు-అని చెప్పిరి.

వేముల విశ్వనాథంగారును, ఉప్పులచంద్రశేఖరగుప్తను ఇపుడు ఆంధ్రవైశ్యులు చేయువర్తకమెంతతక్కువలో నిడిగాడనుభావము సభాసదులకుతోచునట్లు ఉపన్యసించిరి. అందు మొదటివారు జపాను పారిశ్రామిక వ్యాపారమును, రెండవవారు ఆంగ్లేయుల పారిశ్రామిక వ్యాపారమును ఆదర్శముగ బెట్టిరి.

మొదటివారు జపానును ఆదర్శముగపెట్టుట తాను జపానువస్తువుల వ్యాపారము చేయువాడననియు, జపానువారలు ఈదేశప్రజలకు అక్కరకులగు వస్తువులను జనులఅభిరుచులతో మార్పులతోపాటు రోజురోజు క్రొత్తకొత్తవస్తువులు తయారుచేయుచు తక్కినదేశముల పరిశ్రమలకంటె చౌకగా అమ్మగలుగుట తనకు అధికముగ ఆకర్షించినదనిరి. అయితే రెండవవారికి అవిధముగ బ్రిటిషువస్తువుల వ్యాపారమేదియు ఉన్నట్లు బైటపడలేదు. రామలింగంగారు గురుకుల విద్యాపద్ధతిని అభిమానించుచు, ప్రతివైశ్యుడును తన బాలబాలికలను ఏడు ఏడురాగానే చదువవేసి అధమపక్షము ౧౫ ఏడువరకు కదలించకుండ విద్యచెప్పవలెననియు. అప్పటికి అధమపక్షము మెట్రిక్యులేషనుపూర్తియగుననియు, ఇంతమాత్రమైనను సామాన్యవిద్య యుండుట అవసరమనియు సూచించిరి. విద్యాహీనులైనవారలకు సంఘమే ద్రవ్యసహాయము చేయదగుననిరి.

ఉపన్యాసకులు

అధ్యక్షునిఅనంతరము వరుసగా ఉపన్యసించినవారలపేర్లు ఇట్లున్నవి:-

[౧] పాంపాటివిఠల్ గారు. (సిరిసిల్లవాస్తవ్యులు హైదరాబాదువకీలు) [౨] అకులరాజయ్యగుప్త (తిరుమలగిరి), [౩] వెంకటకృష్ణారావు, [౪] వేముల విశ్వనాథం [౫] ఉప్పుల చంద్రశేఖరంగుప్త, [౬] మంచికంటివీరయ్యగుప్త, [౭] రామలింగం, [౮] మాడపాటి హనుమంతరావుగార్లు.

కొన్నివిశేషాలు

మొదట ప్రార్థనకై సర్వేశ్వరశాస్త్రిగారల ఆహ్వానించబడిరి. వారికి పూలమాలవేసిరి. వారు "గణాధిపం భూతగణాధిసేవితం" అనుశ్లోకమునదివి దానితాత్పర్యమును దీర్ఘముగ చెప్పుచుండగా అధ్యక్షులవారు అడ్డుపడి ప్రార్థనచేయుటమాత్రమే జరుగవలెనని మంగళించిరి. అధ్యక్షులవారిఅడ్డమునకు సమాధానముగ శాస్త్రిగారు, ఆశ్లేనచు "మిత్రభావేన సంప్రాప్తం" ఇత్యాదిశ్లోకము చదివి దానిఅర్థముగ తాము [illegible] గావున తనతప్పులేని [illegible] క్షమించవలెననిరి. తర్వాత "ఆవ[illegible]" మొదలుగుశ్లోకమును ఇంకా [illegible] చదివిరి. [illegible]

శ్లోకమునుగాని చదువునప్పుడు లోకయుక్తముగ చదివినందుకు సంతోషించవలసియున్నది.

ఇట్టి మిత్రభావముచే సంప్రాప్తులైన శాస్త్రిగారు అలరువరకు అధ్యక్షునిప్రక [illegible] కూర్చుండి సభ ముగిసినతర్వాత పాంపాటివిఠలుగారితో తనకు ఉపన్యాసకులు కొందరుచెప్పిన కొన్నివిషయములు నచ్చలేదనియు, ఆక్షేపణీయములనియు చెప్పుచుండగావింటిని. సాంబంగ ఆక్షేపణీయమనగా, వైశ్యులు తమఅభివృద్ధికై ద్రవ్యము వెచ్చించుట న్యాయమేకాని, ఉపన్యాసకులు కొందరు వైశ్యులు అనాయకులై పంగనామాలు పట్టెవర్థనాలు పెట్టుకొనివచ్చి సప్తాహములో యజ్ఞములోని చేసెదమనివచ్చువారలకు వేలకొలదిరూపాయిలు సాయము చేయుటగాని దరిద్రులై విద్యకై సహాయముకోరు బాలురకు కొంచెమును ఇచ్చుటకు కనికరించని బ్రాహ్మణులను దూషించుట తప్పనియు, ఎవనికిగాని అతిథి అభ్యాగతులుండవలసినదేయనియు.దరిద్రులకుద్రవ్యసాహాయ్యము చేయవలెనందురా-అడుగుటకు వచ్చినవాడెల్ల దరిద్రుడనుకొనవలసినదేయనియు చెప్పిరి. రెండవ ఆక్షేపణీయమనగా విద్యనేర్చుకొన్నచో వైశ్యులు ఇప్పటికంటె ఎక్కువ ధనవంతులు కాగలరను మాట సత్యముకాదనియు, సమానముగ బి.ఎ., బి.ఎల్. చదువుకొన్న ఇద్దరిలో ఒకరెక్కువధనమార్జించుటయు, ఇంకొకరు తక్కువ ఆర్జించుచుండుటయు జరుగుచుండుట లేదాయని అడిగినచో ఎవరుగాని ఏమైన సమాధానము చెప్పగలరాఅని యడిగిరి. మంచికంటి వీరయ్యగుప్తగారును వేదమంత్రముతో ప్రార్థనచేసిరి.

అధ్యక్షులవారు మొదట సభకు చాలతక్కువమంది వచ్చినందుకు విచారపడిరి. ఉప్పుల చంద్రశేఖరం గుప్తగారల్లే విచారపడిరి. అధ్యక్ష ఉపన్యసించిన మాడపాటి హనుమంతరావుగారు ౨సభకు హాజరుకాదల్చుకొనువచ్చు ఎక్కడనో తిరుమలగిరినుండి ౧౨మంది వచ్చియుండ దగ్గర చుట్టుపక్కలనుండి ఒకరైనను రాకయుండుట విచారకరమేకాని మొదటమొదట అంతేయుండుట సహజమేనని చెప్పి ఆశ్వాసింపజేసిరి.

తర్వాత గమనించదగిన విశేషమేమనగా అధ్యక్షుడు హైదరాబాదులో నాలుగైదువేలమంది వైశ్యులున్నను వారలున్నట్లే కనిపించకుండుటకును, ప్రతివానికిని వైశ్యుడే శత్రువై యుండుటకును కారణము విద్యావిహీనతయు, సంఘటన లేకుండుటయునను సంఘటన వలన వ్యక్తులలో విడివిడిగాలేని ఒక క్రొత్తశక్తి ఏర్పడుననుచు హృదయంగమమైన ఉపమానమునుచూపిరి. గడియారము అనేకభాగములున్నది కాని అవి ఒక్కొక్కటి విడివిడిగా చేయజాలనిపనిని [గంటచూపుటను] సమ్మిళితమై చేయుచున్నవి. ఇట్లేఅవిరి, వైశ్యులు ఒకసంఘమేర్పరచుకొని అప్పుడప్పుడు కలిసి ఆలోచించుకొనుటవలనను, గ్రంథాలయములోచేరి పత్రికలు చదువుటకు తరచుగా కలియుచు పరస్పరభావములు వెల్లడించుకొనుచుండుట వలనను వారలకు ఒకక్రొత్తశక్తి ఇదివరకులేనిది ఏర్పడగలదు.

అధ్యక్షులవారు చెప్పిన మరియొక రెండువిశేషములు గమనించదగినవి. సూచించిన ప్రణాళికను అమలుపరచుటకు ద్రవ్యమెట్లుఅను ప్రశ్నకువారు మొదట అందరును ద్రవ్య మిచ్చుట కష్టముకావచ్చునుకాని ఇట్లు పలుమారులు సమావేశములుచేసి ఈవిషయమై ఆలోచనగాఆలోచనగా దొరకగలదనియు. ఎన్నియో ఆలయాదిసత్రములు కట్టించుచున్న వైశ్యులు అంతకంటె ముఖ్యమగు విద్యాభివృద్ధికై తోడ్పడలేరాయనియు. ప్రస్తుతము కన్యకాపరమేశ్వరి సంస్థలో వైశ్యులలోకేవిధముగను ఉపయోగించకుండ పడియున్న ద్రవ్యమునుండి కొంతభాగమును పొందువిషయమై ఆలోచించదగుననియు, దీనివలన ఆదేవాలయపు పనుల కొటంకముగల్గునో, అప్పుడు వైశ్యులు తప్పక అలోటునుపూర్తిచేయుదురనియు సూచించిరి.

గోలకొండ పత్రిక

భావ నామ సం॥ అధిక భాద్రపద శు॥ ౪

గురువారము

మన మాతృభాషయేది?

గతశనివారమునాటి ఆంధ్రదినపత్రికలో పారనా రోజుల క్రింద మనప్రభుత్వ ప్రకటనశాఖాధికారియగు మీర్జా అలీయార్ ఖాన్ గారిచే ఉస్మానియా విద్యాపీఠముయొక్క మూలలక్షణమగు ఉర్దూ-హిందూస్థాని విధానమును గురించి బ్రాడ్కాస్టుచేయబడిన ఉపన్యాసముపై సంపాదకీయ సమాలోచనచేయబడినది. ఆసంపాదకీయమును సంపూర్ణముగ స్థలాంతరమున ప్రకటించియున్నాము (౧౮ పుటలో "దేశభాషలలో బోధ" అను శీర్షికచూడుడు). దానిప్రవాహధోరణి యొక్క మొత్తముఫలితముగ, మ. ఘ. వ. నిజాంప్రభువుగారి రాష్ట్రములో అందరికిని ఉర్దుయేమాతృభాషయను అభిప్రాయము ఏర్పడవచ్చును గనుకను, అట్టిఅభిప్రాయము సత్యదూరముగను కను, మేమీవిషయమున రెండుమాటలు చెప్పవలసివచ్చినది.

అసలు ఈసంపాదకీయసమాలోచనకు ఏదిమూలమో ఆ అలియార్ ఖానుగారి బ్రాడుకాస్టుఉపన్యాసములో ఏమూలచూచినను హైదరాబాదు సంస్థానమందు జనులకందరికిని, అధమపక్షము ఎక్కువమందికిగాని ఉర్దుమాతృభాషయని ఆఉపన్యాసము విన్నవారికితోచునట్లు చేయువచనములేవియులేవు. అంతస్ఫుటార్థమైన ఉపన్యాసమునకు దానికిలేనిఅర్థమును సూచనచేయుచున్నది. ఆంధ్రపత్రికయొక్క సంపాదకీయము. అలియార్ ఖానుగారి అసలుఉపన్యాసమును చదువక ఆంధ్రపత్రికయొక్క సంపాదకీయమును మాత్రమే చదివినచో అలియార్ ఖానుగారు వెలిబుచ్చియుండని భావములను వారికి అంటగట్టుట సంభవించవచ్చును.

ఆంధ్రపత్రికసంపాదకీయములోని ఈపొరపాటంతయు యావత్తు నిజాంరాష్ట్రవిషయములో ఉర్దుకొక్కదానికే "మాతృభాష" అనిస్వవహరించుటచే జనించినది. అలియార్ ఖానుగారు ఉర్దూభాషను నిజాంరాష్ట్రములో రాజభాషయని చెప్పిరేగాని మాతృభాషయని చెప్పలేదు. మనప్రభుత్వముయొక్క ఆర్థికశాఖామంత్రియు, ఉస్మానియావిద్యాపీఠజనకుడునునగు నవాబ్ సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ బహాదరుగారును ఇదివరలో అనేకసారులు ఉస్మానియావిద్యాపీఠ విధానమునుగూర్చి చెప్పవలసినప్పుడు "మాతృభాషలో విద్యనేర్పుటయే దీనిలక్షణము అనిచెప్పుచుండెడివారు. కాని, ఈవిధముగ నిజాంరాష్ట్రముయావత్తునుగురించి చెప్పుచున్నట్లు వినువారలు అనుకొనునపుడు ఉర్దులోను అందరికిని విద్యనేర్పుపద్ధతిని మాతృభాషలో విద్యనేర్పుపద్ధతియేయని చెప్పుటవలన, నిజాం రాష్ట్రములో అందరికిని ఉర్దుయేమాతృభాషయని వినువారలు పొరపాటుపడుచుండుట గుర్తించియే, సర్ అక్బరుగారు ఢిల్లీలో బ్రాడ్కాస్టు ఉపన్యాసము చేసినపుడు అట్లుచెప్పక నిజాంరాష్ట్రమందు ఏఏభాషలనుమాట్లాడువారలుఎందరెందరుగలరోస్పష్టముగా చెప్పినతర్వాత ఉస్మానియా విద్యాపీఠములో ఉర్దులో విద్యనేర్పబడుచున్నట్లు చెప్పియుండిరి. అదిమొదలుకొని మరల ఉర్దునిజాంరాష్ట్రమునకంతయు మాతృభాషయని తోచునట్లువారు మాట్లాడియుండలేదు.

ఆంధ్రపత్రిక సంపాదకీయవ్యాసము చదువుటచే నిజాంరాష్ట్రములో జనులందరికిని ఉర్దుయే మాతృభాషయని తోచునట్లుచేయు ఇంకొకయంశమేమనగా, ఉస్మానియా విద్యాపీఠములో భాషేతరవిషయముల నన్నింటిని ఉర్దులోనేర్పు విధానమునుగూర్చి "మాతృభాషసర్వవిధముల నభివృద్ధియై ఉన్నతవిద్యనంతను తద్వారా నేర్చుకొనినపుడు తాము నేర్చుకొనిన యంశముల నన్నింటిని జనసామాన్యమునకు వారికి తెలిసినభాషలో తెలియజెప్పుటకెక్కువవీలుగనుండగలదు." అని ప్రశంసించిన వెంటనే, ఆంధ్రవిశ్వకళాపరిషత్తు "ఇపుడిప్పుడేకళాశాల తరగతులందు ఆంధ్రమునభాషేతర విషయమును బోధనము చేయుటకు" చేయుచున్న ప్రయత్నములను ఉస్మానియా విద్యాపీఠముయొక్క ఆచరణతోపోల్చి ఈసంపాదకీయము మెచ్చుకొనుచున్నది. ఉస్మానియా విద్యాపీఠము భాషేతరవిషయములను ఉర్దులో బోధించునట్లే ఆంధ్రవిశ్వకళాపరిషత్తును ఉర్దులోనే బోధించవలెనని ఆంధ్రపత్రిక ఎందుకు కోరరాదు? అట్లుకోరకుండుటలో దాని ఆశయము బ్రిటిషు ఆంధ్రదేశములోని జనులకందరికిని ఉర్దుమాతృభాషకాదనియేకదా. కాబట్టి ఆంధ్రవిశ్వకళాపరిషత్తు భాషేతరవిషయములను ఆంధ్రభాషలో బోధించుటకు పోలికగ ఉర్దులో భాషేతర విషయములను బోధించుచున్న ఉస్మానియా విద్యాపీఠమును గ్రహించుటవలన ఆంధ్రపత్రికకు ఇప్పటికిని నిజాంరాష్ట్రములో ప్రతిఒకనికిని ఉర్దుయే మాతృభాషయనునమ్మకమున్నట్లు తేటపడుచున్నది. ఇదే నమ్మకమును ఇంతవరకును దేనినిగురించి చర్చించుచుంటిమో ఆసంపాదకీయము చదువువారలకు (నిజాంరాష్ట్రపుమల్కీలు కానివారలకు) కలిగించుచున్నది.

ఇక ఈపొరపాటును తొలగించుటకై, నిజాంరాష్ట్రజనసంఖ్యావిశేషములకు సంబంధించిన ఈక్రింది అంకెలను ప్రభుత్వప్రకటితమగు జనపరిగణన నివేదికనుండి తీసి చూపుచున్నాము:

మొత్తముజనసంఖ్య	౧౪౪౩౬౧౪౮
తెలుగు మాతృభాషగలవారు	౬౯౭౨౫౩౪
(అనగా మొత్తము జనసంఖ్యలో వేయింటికి ౪౮౩ మంది)	
మహారాష్ట్రముమాతృభాషగాగలవారలు	౩౭౬౯౬౩౪
(అనగా మొత్తముజనసంఖ్యలో వేయింటికి ౨౬౧ మంది)	
కన్నడము మాతృభాషగగలవారలు	౧౬౦౬౩౭౮
(అనగా మొత్తము జనసంఖ్యలో వేయింటికి ౧౧౧ మంది)	
ఉర్దుమాతృభాషగలవారలు	౧౪౮౨౯౨౧
(అనగా మొత్తముజనసంఖ్యలో వేయింటికి ౧౦౪ మంది)	

నిజాంరాష్ట్రజనులకు ఉర్దుమాతృభాషయోలేక మరేదియో ఈఅంకెలనుబట్టి ఎవరుగాని నిర్ధారణచేసికొనగలరు.

రాకపోకలు

ఉన్నత న్యాయస్థాన (హైకోర్టు) అదనపు న్యాయమూర్తియగు మౌలానా అబ్దుల్ ఖదీర [బాదాయూని] గారు బొంబాయిమీదుగా బదాయూను వెళ్లినటుల తెలియుచున్నది. వీరు బొంబాయిలో రెండురోజులుండి తర్వాత బదాయూను వెళ్లగలరనియు ఒకమాసము రోజుల తర్వాత నగరము దయచేయగలరని తెలియుచున్నది.

ప్రస్తుతము ఇంగ్లండులో ఉన్న మిస్టర్ డబ్ల్యూ టర్నరు [ప్రిన్సిపాల్, నిజాంకాలేజ్] ౧౯౩౬ సెప్టెంబరు ఆఖరు నెలలో నగరము విజయము చేయగలరు,

ఆర్థికమంత్రియగు రైటు ఆనరబుల్ సర్ అక్బరు హైదరీగారి ౧౨ వ మెహరు ఉదయము మద్రాసునుండి నగరము విచ్చేసిరి.

విద్యాశాఖ అధ్యక్షులగు మౌల్వి ఫజలు మహమ్మదుఖాన్ గారు ఇంగ్లండునకు వెళ్లుచున్న తనకుమారుని సాగనంపుటకు బొంబాయివరకు వెళ్లియుండిరి. తిరిగినగరము విచ్చేసినటుల తెలియుచున్నది.

గతవారములో దేవరకొండనకువెళ్లిన నాజం ఆత్యాలు అగు మౌల్వి అబ్దుల్వాహబ్ ఖాన్ గారు తిరిగినగరమునకు విచ్చేసిరి.

ఇదివరలో నాజంఆత్యాలుగా పనిచేసిన శ్రీయుత నారాయణరావుగారిని సూర్యాపేటకల్లుపై మార్చినందున పదివినివీకరించుటపరంగల్లు చేంచేయునప్పుడు నిజాం ఆత్యాలుఉద్యోగులపక్షమున పూలహారములతో సత్కరించిరి.

నిజామాబాదుకు దౌరాకువెళ్లిన సెషన్ న్యాయాధికారియగు నవాబు హసనియార్ జంగుగారు నగరము దయచేసినటుల తెలియుచున్నది.

హైకోర్టు కాగితము గస్తీ

ప్రభుత్వ ప్రకటన శాఖవారి లేఖ

ప్రభుత్వ ప్రకటన శాఖాధికారిగారు క్రిందివిధముగ తెలియజేయుచున్నారు:-

"హైకోర్టుకాగితపు గస్తీ" అను శీర్షికతో మీ ౧౩ జూలై ౧౯౩౬ నాటి సంచికలో ఒకలేఖ ప్రకటించబడినది దానివిషయమున, నేను ఈవిషయమును చెప్పదలచినాను. న్యాయస్థానములలో పెట్టు దరఖాస్తులకు ౩౦ పౌనుల రూప్యాల కాగితము ఉపయోగించవలెనని నిర్ణయించుటకుముందు దేశీయకాగితముల రకములన్నియు లభించినంతవరకు సరిగా పరిశీలించబడినవి. అవి అన్నియు అర్జీలు వ్రాయుటకు ఉపయోగపడు దానికంటె ఎక్కువగా అమ్మకు తగినవని తేలినవి. ఇప్పుడు ఈచర్చలోనున్న సర్కారీ వాటర్ మార్కుగల కాగితము న్యాయస్థానకార్యాలయము లన్నిటిలోను దొరకును, దానివెల షీటు ౧కి ౪ పాయిలే.

ఆబ్కారీ దారోగాపదవికై

౭వందల దరఖాస్తులు

ఇటీవల అబ్కారీశాఖలో ఇన్స్పెక్టరుమరియు సబుఇన్స్పెక్టరుస్థానములు ఖాళీ ఉన్నందున ౫ మెహరులోపల అర్జీలనుపంపవలెననియు, ౯ మెహరురోజు సమావేశము కావలెననియు అబ్కారీశాఖవారు ప్రకటించియుండిరి. పైప్రకటనప్రకారము సమావేశమైనరోజు అభ్యర్థుల సంఖ్య ౭వందలు ఉండెననియు, వీరిలో పట్టభద్రులును, మెట్రిక్యులేట్లును కలిసియుండిరనియు తెలియుచున్నది,

ఆత్మహత్య

దగ్గును భరించలేకపోవుట


గోల్కొండ జిల్లా మెహరు ౧౧:-

గోలకొండ [ఒజార్ దరువాజ] లో ఒకస్త్రీ సైదరుఆలీగారితోటలో ఒకస్త్రీ శవము లభించినది. పోలీసువారికి తెలిసి జానామాచేయుచుండ ఒక స్త్రీ వచ్చి కుడు తనభర్త అని చెప్పెను. ఆయువకుడు కొంతకాలమునుండి దగ్గుచే అపరిమితముగా బాధపడుచుండినందున సహించలేక తోటలో ఏ ఔషధము అగుపాటు లభించుటకైపోవనివచ్చి తోటలో మరణించియుండునని అనుచున్నారు

ఉద్యోగవిషయములు

నవాబు ఘఖురునవాజ్ జంగు బహద్దరుగారి జాగీరుగ్రామమగు చేలపల్లి ప్రధాన న్యాయాధికారియగు మౌల్వీమీరు షా-ఆ-దతుఆలీ ఎం.ఏ ఎల్ ఎల్ ,బి గారు ఈసంవత్సరము సహాదేశమునుండి ప్రారంభమునుండి నాలుగుమాసముల సెలవుతీసుకొని వెళ్లినందున వీరిస్థానే రెండవ దర్జావకీలుయగు మౌల్వీ అహమదు షేరొగ్దీన్ గారు పనిచేయుటకు ప్రభుత్వము ఆజ్ఞనిచ్చిరి.

గంగాపురము ప్రధాన న్యాయాధికారి [మున్సిఫు] అగు మౌల్వీ మహమ్మదు మెహదిగారు ౧౦ వ షహరేవరు ౧౩౪౫ ఫ నుండి మూడుమాసముల ౧౫ దినములు సెలవుకోరినందున ప్రభుత్వమువారు అంగీకరించుచు సెలవుకాలములో విదేశములకు వెళ్లుటకుకూడా అనుజ్ఞనొసగియున్నారు.



నవాబు నాసరుయార్ జంగ్ బహద్దరుగారి జాగీరు ప్రధాన న్యాయస్థానములకు చేరుచున్నయు యాదగిరిలో విచారణకు తేబడు చీతాపురము అభియోగములు చీతాపురము ప్రధాన న్యాయస్థానమునకుమార్చుచు, రాబోవు అభియోగములుకూడా చీతాపురము న్యాయస్థానమునందే విచారణజరుపుట ప్రభుత్వమువారు అనుమతినిచ్చిరి

జాతీయనాయకుల బొమ్మలు నిషేధింపరాదు

క్రిందిఉద్యోగులకు తపాలాశాఖవారిఆజ్ఞ

ఢిల్లీ; ఆగస్టు ౧౫:—
ఇండియా తపాలా మరియు తంతివార్తశాఖాధికారి ఈక్రిందివిధమున నొకగస్తీని ప్రకటించిరి:—

ఇదివరకు శాసనోల్లంఘన ఉద్యమమునకు చేయూతనిచ్చుటకు జాతీయనాయకుల బొమ్మలుగల కార్డులను నిషేధించుటకుగస్తీ విడలియుండెను. కాని శాసనోల్లంఘన ఇపుడు ప్రచారములేదు కావున పురాతనగస్తీప్రకారము చర్యతీసుకొన వలసిన అవసరములేదు. జాతీయనాయకుల బొమ్మలుగలకవరులు, కార్డులు పోస్టువారు నిషేధింపరాదు.

సర్ అక్బర్ హైదరి గారికి అరవిందుని ఆశీర్వచనము

పుదుచ్చేరి: ఆగస్టు ౧౫
అరవిందయోగిగారు శిష్యులకుగాని, ఇతరులకుగాని దర్శనమిచ్చురోజులు ప్రతిఏట రెండో మూడో మాత్రముండును. వాటిలో జన్మదినమొక్కటి. నేడు ౬౫-వ జన్మదినమగుటచే వారినిసందర్శించుటకువివిధరాష్ట్రములనుండివచ్చిరి. వారిలో నిజాంరాష్ట్ర అర్థికప్రభుత్వ పుసభ్యులగు అక్బరు హైదరీగారొకరు. వారు భార్యాయుక్తులై అరవిందయోగిని సందర్శించి, వారి మానపూర్వకాశీర్వాదములను బడసిరి. దర్శనమిచ్చునాడైనను, వారుమాట్లాడరు. ౧౦ ఏండ్లనుండి వారు మౌనవ్రతము పూనియున్నారు. దర్శనార్థము ౩౦౦ మంది బయటివారు, ౧౫౦మంది ఆశ్రమవాసులు కాచుకొనియుండుటచే ఉదయం ౭-౩౦నుండి సాయం...డున్నరవరకు, వచ్చువారును పోవువారు ...ప్రజవరెమండిరి.

నిరుద్యోగులు ఆత్మహత్యాయత్నములు

లాహోరు, ఆగస్టు ౧౧:—
ఒకనిరుద్యోగి, "నాకు ఉద్యోగములభించలేదు. ఆకలిభరించలేను. బ్రతుకుటవీదుర్లభ"మనిబిగ్గరగా కేకలువేసి రావినదిలోదూకెను. నిర్మాణశాఖ ఉద్యోగులు ఈఆలపువిని పల్లెటూరువారలచే నిరుద్యోగిని బయటికితీసి పోలీసువారికొప్పగించిరి

వేరొకచోట నొకనిరుద్యోగి ఆత్మహత్యగావించుకొనుటకు రైలుపట్టాలమీద పరుండెను రైలుబండిడ్రైవరు కనిపెట్టిరైలునాపి ఆయువకుని పోలీసువారికి వసపరచెను.

ప్రపంచ పరిశ్రమాభివృద్ధిలో రష్యాకు అగ్రస్థానము

సంఘమువారి ప్రకటన

పరిశ్రమాభివృద్ధిలో రష్యాదేశము ప్రథమస్థానమునందును జపాను రెండవస్థానమునందును బ్రిటిషుదేశము పదవస్థానమునందును అమెరికాదేశము ౧౭వస్థానమునందునున్నవి. ౧౯౨౯ లో కంటె ౧౯౩౬లో రష్యాలో పరిశ్రమలు ౧౦౦నుండి ౨౯౬కిని, జపానులో ౧౦౦నుండి ౧౮౩కును, బ్రిటనులో ౧౦౦నుండి ౧౧౬కిని హెచ్చినవి. అమెరికాలో ౧౦౦కి తక్కువగానే అనగా ౭౨గా నున్నవి. ఇచట మారుఅనునది ఉదాహరణకొరకు తీసుకొనబడిన సంఖ్య—అని నానాదేశసంఘమువారు ప్రకటించిరని "ఇకనమిస్టు"అను పత్రికలో వ్రాయబడెను

—ఆంధ్ర

జారుధరలు దడువైరామనగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజి)

ధాతనామసం॥ భాద్రపదశు॥ ౩ బుధవారం

			పల్లా ౧౩ రు. అ. ప
బక్షీ గోధుమలు		,,	౧౫-౧౬౪
గోధుమలు తెలాల్య మొ॥		,,	౧౫-౧౫౧
బియ్యముదొడ్డవి క్రొ॥ మొ॥		,,	౧౩౧-౧౩౪
,, నానకరాంలు క్రొత్తవి		,,	౧౮౪-౧౫౧
,, నానకరాంలు పాతవి		,,	౧౯-౧౮
,, కాళిపిచోడీలు		,,	౧౭-౧౮౪
,, కిచిడిసాంబారులుకొత్తవి		,,	౧౫౪-౧౯
,, రామసాగరాలుకొత్తవి		,,	౧౮౧-౧౮౪
,, డిటో పా॥		,,	౧౫-౧౯
,, పిచోడీలు		,,	౨౫-౨౬
,, అమర్ సర్ సన్నబియ్యం		,,	౩౫-౪౦
,, మోతిచూరు బియ్యం		,,	౩౫-౩౮
కందులు	పెద్దవి	,,	౬౧-౬౪
కందిపప్పు	పెద్దది	,,	౧౩౪-౧౮
పచ్చపెసలు		,,	౧౦-౧౦౧
పచ్చపెసరపప్పు		,,	౧౫-౧౫౧
నల్లపెసలు		,	౭౪-౮౬
మినుములు		,,	౬౧-౬౨
మినప పప్పు		,,	౧౫-౧౫౬
ఉలవలు		,,	౭-౮౧
జొన్నలు		,,	౬౪-౧౦
శిరి సెనగలు		,,	౧౨-౧౨౧
సెనగలు	కొత్తవి	,,	-౧౧౪
బొప్పు		,,	౧౨-౧౨౦
కపుడు		,,	౩-౩౪
పత్తిగింజలు		,,	౭-౮౧
అలచందలు		,,	౬౪-౧౦
అనుములు		,,	౮౪-౬
బటాణాలు		,,	౮౪-౬౧
తెల్లనువ్వులు		,,	౨౧-౨౨
బెల్లము		,,	౧౦-౧౦౧
ఎఱ్ఱ చక్కెర		.	౧౫-౧౯
తెల్ల చక్కెర		.	౧౨౧-౧౨౧
వేరుసెనగ	చిన్నవి	,,	౨౧-౨౨
పసుపు		.	౧౧-౧౨
మిరప కాయలు		..	౧౫-౨౨
చింతపండు క్రొ॥ మొ॥		.	౧౮-౨౧
అల్లం	౧౨ శేర్లకు మొదలు		౨౪-౨౪
సింగి	౪౦ శేర్లకు		౪౦-
పుల్లిగడ్డ	పల్లా౧౩		౯-౯౧
ఉల్లిగడ్డ	౧౨ శే॥		౩-౩౧
వేరుసెనగనూనె			-౪౪
చింతపండు పాతది	పల్లా ౧౩		౧౨-౧౩
కుసుమలు			౧౧౧-౧౧౨
గడ్డినువ్వులు			౧౩-౧౩౪
తెపిలు	పల్లా ౧౩		౮౧-౮౪
లంకలు	,,		౬౧-౬౪
లంక పప్పు	,,		౧౧-౧౧౪
లంకపిండి	,,		౧౨-౧౨౧
ధనియాలు	మం౧కి శే౧౯		౧౪-౧౪౨
మెంతులు మం॥			౨౧-౨౪
సోంపు	శే॥ ౪౦		౬౪-౧౦
ఆముదాలు	,		౧౫-౧౯
కొర్రలు తెల్లవి	,,		౬
కుసుమలు	,,		౬౪-౧౦౧
సోమ	,,		౧౪-౧౪౨
ఆవాలు	,,		౨౧-౨౪
వెండి	౧౦౦ తు॥		౫౮౪-౫౮౪
బంగారము	తు౧కి		౪౧౪-౪౧౪
పవరను	,,		౨౯౪౨

ఉర్దూ క్రొత్తమాసపత్రిక

నాంపల్లిలోనున్న ప్రభుత్వోన్నతపాఠశాలవారి యాజమాన్యమున "తల్మీజు" (విద్యార్థి) అను నొకమాసపత్రిక ఈసంవత్సరము అక్టోబరు నెలనుండి బెడలబోవుచున్నదని తెలియుచున్నది

శ్రీవిమలేందుబోసుగారి భరతనాట్య ప్రదర్శనము



(హైదరాబాదు లలితకళోపాసక సంఘకార్యదర్శిగారిట్లు ప్రకటించగోరిరి)

"భరతనాట్యమభ్యసించుటకై పన్నెండుసంవత్సరములు విదేశసంచారముసల్పి, సమకళానైపుణిని కళాకోవిదులకెరుకపరచి, రవీంద్రనాథటాగూర్, సర్ రాధాకృష్ణన్ ఆట్టి వంటి మహనీయులచే మెప్పువడసినవారు శ్రీవిమలేందుగారు. వీరుఇప్పుడు మూడు ప్రపంచారముచేయుటకై బయలుదేరి బొంబాయికి వెళ్లికముందు ఇచటకొన్ని ప్రదర్శనముల నీయదలచిరి.

సోమవారం, ౨౮వ ఆగస్టువాడు సాయంత్రం ఏడుగంటలకు హైద్రాబాదు లలితకళోపాసక సంఘంవారితరఫున శ్రీరాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి పోషకత్వమున రసకళను ప్రదర్శించెదరు"

న్యాయస్థానములు

భర్త భార్యనుచంపుట

భర్తకు ఆజన్మాంత కారాగారవాస శిక్ష

హైదరాబాదు ౧౦ మెహరు

నలగొండజిల్లాలోని మిర్యాలగూడెం తాలూకా [illegible] గ్రామవాస్తవ్యుడగు మదనుడు లేక [illegible] తనభార్యను గొడ్డలితో గాయపరచిచంపి తానుకూడా తన మెడపై గాయపరచుకొనెను. పోలీసువారు నేరస్థుని అరెస్టుచేసి మిర్యాలగూడెము (ప్రధాన మున్సఫీ) న్యాయస్థానమున కొప్పగించిరి. పై న్యాయస్థానమువారు విచారణానంతరము మొకద్దమను సెషనుకుమార్చిరి. సెషను గౌరవన్యాయాధికారిగారు నేరస్థునికి ఆజన్మాంత కారాగారవాసశిక్ష విధించి పునర్విమర్శకొరకు ఉన్నత న్యాయస్థానమునకు [హైకోర్టునకు] అభియోగ వివరములను పంపించిరి. న్యాయమూర్తులగు నవాబు [illegible] యారుజంగు బహద్దురు మరియు నవాబు [illegible] యారుజంగు బహద్దురు ఈయభియోగము పరిశీలించి సెషనుశిక్షను ఖాయపరచిరి.

డబ్బాశతో
అల్లుడు మామను చంపుట

హైదరాబాదు ౧౦ మెహరు

నల్లగొండజిల్లాలోని జనగామ తాలూకా [illegible] నాగలాపురవాస్తవ్యుడు [illegible] యిదే తాలూకా [illegible] గ్రామమను [illegible] పురములో వుండు [illegible] తనఅల్లునికి అప్పయిచ్చియుండెను. [illegible] చెల్లించుటలో అల్లుడు వేసారించుటచే మామ కోర్టుకెక్కినట్లుగా [illegible] మామఅల్లుండ్లలో మనస్పర్ధలు కలిగినవి కాని పలచబడుచుండెను.

[illegible] ౧౩ [illegible] రోజు మామ జనగాము ఇంటికి తిరిగివచ్చుచుండెను. రాత్రికాలము [illegible] చే త్రోవలోనున్న తనఅల్లుని గ్రామమగు [illegible] తాపురములో అల్లునియింటనే బసచేసి ఉదయము రెండు లేక మూడుగంటల సమయమున యింటికి వెళ్లుటకు మామలేచి వెళ్లగా అల్లుడు కొంతదూరము వెంటాడెను. [illegible] వద్దనుండి వెళ్లుచుండు సమయమున కత్తితో కొట్టి చంపివేసి శవమును బురదలో త్రొక్కెను. పోలీసువారు అంతయు తెలిసి అల్లుని అరెస్టుచేసి న్యాయస్థానమునకు [illegible] సెషనుకు మార్చివేయ సెషనువారు నేరస్థునికి ఆజన్మాంత కారాగారశిక్ష విధించి సవరణకై హైకోర్టునకు అభియోగము పంపించిరి. హైకోర్టు న్యాయమూర్తులు నవాబు మిర్జాయారుజంగుబహద్దురు మరియు నవాబు జీవన్యారుజంగు బహద్దురుగారు అభియోగమును పరిశీలించి సెషను తీర్పును [illegible] చేయవలసిన అగత్యములేనట్లు తమ అభిప్రాయముల దెల్పిరి.

అత్తమీది కోపము
దుత్తమీద తీర్చెను

హైదరాబాదు ౧౦ మెహరు

[illegible] లక్ష్మమ్మ [illegible] గారి [illegible] ప్రధాన న్యాయస్థానము [illegible] తాలూకా [illegible] చెందిన యొక గ్రామమున [illegible] ఉండెను. ఈ మొకద్దమ [illegible] ఉండువారు, [illegible] [illegible]

తగదని నీతిగా గ్రామములోని యొక స్త్రీ చెప్పుచు తనపెద్దతనము సాగునని విశ్వాసముగా ప్రవర్తించెను. దీనివలన గంగవ్వకు మనస్సులో [illegible] సమయమునకు [illegible] చేయుచుండెను. [illegible] సం తేది ౧౩ [illegible] ఉదయము ౫ లేక ౬ గంటల సమయమున [illegible] నిర్లక్ష్యముగా ప్రవర్తించిన స్త్రీ [illegible] సంవత్సరముల కుమారుని వెంటతీసుకొని ఒక అరణ్యప్రదేశములోగల మాలి [illegible] గారి బావిలో త్రోసివేసెను. బాలుడు మరణించి పైకితేలిన తర్వాత శవమును [illegible] తనయింటికి తెచ్చి ఒక అరలో శవమును దాచి తాను ఉరిబెట్టుకొనుటకు ప్రయత్నించుచుండెగనే కొందరు ప్రజలు వచ్చి ఉరితాడు కోసివేసి గంగవ్వను బ్రతికించిరి. ఈవార్త పోలీసువారికి తెలిసి గంగవ్వను అరెస్టుచేసి [illegible] న్యాయస్థానమున [illegible] పరచగా న్యాయాధికారిగారు విచారణచేసి సెషను కప్పగించిరి. సెషనువారు "బుద్ధిపూర్వకముగా చంపుట" అను నేరము క్రింద గంగవ్వకు శిక్షచేసిరి. ఈఅభియోగము పునర్విమర్శకై ఉన్నత న్యాయస్థానమునకు తేబడెను. న్యాయమూర్తులగు నవాబు మసాహబుజంగ బహద్దురు మరియు నవాబు జీవన్యారుజంగు బహద్దురు అభియోగమును పరిశీలించి సెషను తీర్పుతో ఏకీభవించిరి.

జూరీలలో
న్యాయమూర్తులలో
భిన్నాభిప్రాయములు

హైదరాబాదు [illegible] గూడెంలో వెంకటు అనువాడు [illegible] స్వామిని చంపిన అభియోగము [illegible] హైకోర్టు న్యాయమూర్తులగు శ్రీయుత లక్ష్మారెడ్డి సముఖమున విచారణకు వచ్చెను. సాక్షుల వాఙ్మూలములను తీసికొని న్యాయవాదులవాదములు జరిగిన పిమ్మట న్యాయమూర్తులవారు జూరీలకు అభియోగములనుగూర్చి వివరించిరి. అనంతరము జూరీ సభ్యులు విశ్రాంతి గదిలోకి వెళ్లి [illegible] గంటలవరకు బాగుగా ఆలోచించి [illegible] జూరీసభ్యులు నేరము రుజువుకాలేదని తమ అభిప్రాయమిచ్చిరి. [illegible] ఇరువురు సభ్యులు [illegible] న్యాయమూర్తులవారు [illegible] అభిప్రాయములను ఆమోదించి విచారణ ముగించిరి.

నేరస్థుని వకీలుఅగు [illegible] (అన్సారి) గారు "జూరీసభ్యులు ఎక్కువ సంఖ్య నేరము రుజువుకాలేదని తెల్పినారు [illegible] జమానతుపై విడుదల చేయుడని" కోరను. న్యాయమూర్తులవారు అన్సారిగారి కోరికను అంగీకరించి రు ౨౦౦౦ల జమానతుపై విడుదలచేయుటకు అనుమతినిచ్చిరి.

సికింద్రాబాదులో కల్దారు
దొంగనోట్ల అభియోగము

రజతోత్సవములో ఉపయోగించు యత్నము

సికింద్రాబాదు రైల్వే పోలీసువారు పంజాబురాష్ట్రములోని [illegible] జిల్లా కాపురస్థుడగు [illegible] అనువానిని అరెస్టుచేసిరి. తర్వాత దేహపరీక్షలో ఒకదొంగనోటు మరికొన్ని [illegible] నేరస్థుడు [illegible] న్యాయస్థానమున కొప్పగింపబడెను. ఈ న్యాయస్థానమువారు సెషను [illegible] మార్చిరి.

వివరములు

[illegible] సికింద్రాబాదు రైల్వే స్టేషనులో సికింద్రాబాదు రైల్వే [illegible] [illegible] మానముపై పట్టుకొనబడి, న్యాయస్థానమున కొప్పగింపబడెను. పిదప సెషనుకు మార్చిరి. సెషనువారు [illegible] తక్కడి న్యాయస్థానములో నేరస్థుని పైనుండి మరియు ప్రభుత్వము పైనుండి ఇంచుమించు [illegible] సాక్షుల వాఙ్మూలములు తీసుకొనబడినవి. అందులో కొన్ని ఈదిగువ ఉదహరించుచున్నాము.

వాఙ్మూలములు

ప్రప్రథమమున స్టేషనులో తాను పట్టుకొనబడితినియు, తర్వాత దేహపరీక్షలో ఒక చిన్న పుస్తకము అయిదురూపాయలు మరియు పదిరూపాయల దొంగనోట్లు దొరికెననియు తర్వాత తాను బొల్లారములో ఉన్న నేరస్థుని ఇల్లు పరిశోధించగ కొన్ని [illegible] కాగితములుగల ఒకబొత్త మరియు సంపూర్తిగాని ౧౦౦ రూపాయల ఒకనోటు దొరికెననియు తర్వాత తాజీరాతు హింద కలము (అలీఫ్) మరియు కలము (దాల్) దఫాల ప్రకారము సికింద్రాబాదు రెండవ మేజస్ట్రేటు అగు అండర్సన్‌గారి సముఖమున [illegible] వారు సెషనుకు అప్పగించిరనియు రైల్వే పోలీసు తాత్కాలిక నాయబు [illegible] గారు పరిశోధకులుగా తమ వాఙ్మూలములో తెల్పిరి.

ప్రభుత్వ సాక్షులలో నొకడు నేరస్థుడు నిజాం ప్రభువుగారి రజతోత్సవ సందర్భములో దొంగనోట్లనుమార్చ చూచుచుండెనని తెలిపిరి. ఈదొంగనోట్లను [illegible] పరీక్షనకు ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏజంటుగారివద్దకు పంపగా వారు ఇండియా ప్రభుత్వమువారి మాస్టరు సెక్యూరిటి ప్రింటింగువారికిని మరియు ఇండియా ప్రభుత్వ నోట్ల ప్లాకులను చేయువారివద్దకును పంపుటకు అభిప్రాయమిచ్చిరి. వీరి వాఙ్మూలముకూడ తీసికొనబడెను. ఇండియా ప్రభుత్వపునోట్లు మరియు ప్లాకులను చేయువారి వాఙ్మూలములను కమిషను ద్వారా తీసుకొనిరి. వారు నూరు రూపాయిల నోట్లు [illegible] చాలాకాలను ప్రభుత్వము [illegible] నియు కొన్నిరోజులతర్వాత [illegible] రంగు పలచబడగలదనియు తెలిపిరి.

ఇమ్మాంజలీ అను వేశేవాడు తన వాఙ్మూలములో తాను అజ్మీరుకు [illegible] చుండగా రైలులో నేరస్థుడు కలిసెననియు, అప్పటినుండి స్నేహము కలిగెననియు తన విలాసము నేరస్థుడు వ్రాసుకొనుచు నిజాంప్రభువుగారి రజతోత్సవపు తేది అడిగి అక్టోబరులో [illegible] అని చెప్పెననియు కొన్ని రోజుల తర్వాత సికింద్రాబాదునకువచ్చి పై మేశే [illegible] కలిసికొని [illegible] హైదరాబాదు [illegible] బొంబాయి [illegible] అక్కడ [illegible] పదిరూపాయల నోటు [illegible] చుచుండ ఒకనోటు చెడిపోయెననియు [illegible] రెండవరోజు చిల్కలగూడెంలో జరుగు క్రికెటు మ్యాచునకు [illegible] మేశేవానితో "నీవు యిక్కడ ఉండువాడవు కావున పరదేశియుడనగు నాకు సహాయము ఉండిన చాలా లాభకరముగా ఉండును [illegible] రజతోత్సవ సందర్భమున సాగించగలను" అని నేరస్థునితో చెప్పెననియు [illegible] వాఙ్మూలములో పరిశోధకునికి చెప్పిరి.

నేరస్థుని కోరిక

మాస్టరు సెక్యూరిటీ [illegible] గారి వాఙ్మూలముపై తను జిరహా చేయుటకు తాను తనస్వంత ఖర్చులతో [illegible] న్యాయస్థానమును నేరస్థుడు అడ్డుకొనెను. కాని ప్రభుత్వ న్యాయవాదిగారు అంగీకరించనందున అనుమతియివ్వలేదు.

కొన్ని గృహ పరిశ్రమలు

కర్త.

సంతపురి రామకృష్ణారావుగారు

(మేనేజరు యస్. వీరరాఘవులయం, హనుమకొండ)

తలనూనెలు చేయువిధము

తరచుగా బజారులో విక్రయింపబడు తలనూనెలు అన్నియు వైటుఆయిల్ అమనొక విధమైన నూనెతో సిద్ధముచేయబడును కాని వైటుఆయిల్ తో సిద్ధపరచబడిన తలనూనె మిసుల చెరుపును గల్గించును వెంట్రుకలు తెల్లబడుట తలభారము, చుండు, వెంట్రుకలు రాలిపోవుట మున్నగువని తటస్థించును

కొబ్బరినూనె, నువ్వులనూనెతో సిద్ధపరచబడు తలనూనె చాలా ప్రశస్తమైనది. కాని పై నూనెలను శుభ్రపరచుకొనుట కొంత కష్టము గాయుండును. అయినను, కష్టపడి నూనెలను శుభ్రపర్చుకొని, కొబ్బెరినూనె మరియు నువ్వులనూనెలతో సిద్ధపరచబడు తలనూనెల ప్రక్రియ [ఫార్ములా] ఈక్రింద వివరింపనైనది పాఠకులు సిద్ధపర్చుకొనెదరుగాక! మరియు తెలియనివిషయములను ఈక్రింది అడ్రసుకు వ్రాసి, తెలుసుకొనవచ్చును

నువ్వులనూనెను శుభ్రపరచు విధము

ప్రశస్తమైన ౧ సేరు నువ్వులనూనెను గాజుది ఒకపెద్ద కళాయిబానలో పోసి, సేరుకు తనుపాటి ౬ ఔన్సుల సల్ఫ్యూరిక్ ఆసిడ్ [గంధకమ్లము] కొద్దికొద్దిగా నూనెలోపోయుచు నొక కొయ్యకడ్డీతో బాగుగా కలుపుచుండవలయును. సల్ఫ్యూరిక్ ఆసిడ్ ఒకేసారి కలుపరాదు కొద్దికొద్దిగాపోయుచు కలుపకొనవలెను ఇట్లు కలుపుకొన్నకొలది, నూనెరంగు తెలుపు కద్దముగామారును; అపై, అట్టినూనెను, ౨౪ గంటలకాలము నిలువయుండునట్లు పెట్టవలయును అట్లు నిలువయుండిన నూనె అడుగు భాగమున [illegible] కొట్టిన క్రొవ్వుపదార్థము పేరి పైకి తేలిపోవును పిమ్మట అట్టి తేటనూనెను [illegible] గాకొని, ఒకశుభ్రమైన సీసాలోపోసి [illegible] ఉంచవలెను. పిమ్మట అట్టి శుభ్రమైన [illegible] తక్కువది సువాసన వస్తువులను కలిపి వాడవలయును.

శుద్ధమైన నూనె	౧ సేరు
లావండర్ ఆయిల్	౫ డ్రాములు
బేర్గామట్ ఆయిల్	౫ డ్రాములు
ఎసెన్సు జాస్మిన్	౨ ,,
ఎసెన్సురోజా	౨ ,,
ఓటోహీనా	౧ డ్రాము

ఈపై సువాసన వస్తువులన్నియు ఒకేసారి పైనూనెలో కలుపుకొనవచ్చును లేదా ఒకటి రెండు కలిపియైనను వాడవచ్చును

ఇట్టినూనె తలకువాడుటకు చాల ప్రశస్తము ఇతరోపకారము కొబ్బెరినూనెను ఈక్రింది విధముగా శుభ్రపరచుకొనేది.

౧ సోడాకార్బనేటు ౬ తులములు

౨ కేటమంచిపిండి ౨౦ తులములు

పై కార్బనుసోడా కలిపిన పిదప వేరే సిద్ధపరచుకొని, పిమ్మట రెండుసేర్లు కొబ్బెరినూనెలో కలిపి, ౨౦ నిమిషములవరకు వేడిచేసి కొయ్యకడ్డీతో కలుపుచుండవలయును పిమ్మట పాత్రతులను పరిమాణము సోడియంక్లోరైడ్ కలుపుకొని, అపై ౧౫ నిమిషములు వచ్చునేని, పిమ్మట అట్లే నిలువయుండునట్లు నొనవలెను ౨౪ ఘంటలతర్వాత రెండవదినము పై తేటనూనెను గైకొని పై ప్రక్రియ ప్రకారముగా, సువాసన ద్రవ్యములను మిశ్రము చేయదగును.

నోటు ఈపరిశ్రమకు అనుకూలించు పాత్రసామగ్రి ప్రత్యేకమైయుండవలయును ఇంటిలో తరుచుగావాడబడు పాత్రలుఅనుకూలించవు తాంబంచీని,అలవానియం ఈలాంటివాటిని ఉపయోగించుట శ్రేయస్కరమగును.

భార్యనుచంపి తానే పోలీసుస్వాధీన మగుట

లాహోరు ఆగస్టు ౧౮

సరస్వతిఅను ౨౧సంవత్సరముల స్త్రీ అయిదుసంవత్సరములనుండి దగ్గుచే బాధపడుచుండెను ఒకనాడు ఈమెకు బాధ అపరిమితమయి జీవించుటకంటె మరణించుటేమేలని తనను చంపమని భర్తను వేడుకొని భర్తచేతి కత్తి నందించెను భర్త భార్యకోరికను నెరవేర్చి మామగారికి తెలిపెను. తర్వాత పోలీసువారికి తెల్పి స్వాధీనపరచుకొనుమనెను

ఈతడు గొప్పవ్యాపారస్థుడును, గౌరవనీయమైన కుటుంబమునకు చెందినవాడునని తెలియుచున్నది.

ప్రత్తివిత్తులు తీయు నూతన పద్ధతి

గాంధీమహాత్ముని ప్రకటన

వార్ధావాస్తవ్యులగు శ్రీరాధాకృష్ణ బజాజ్ గారు ప్రత్తివిత్తులుతీయుటకు సులువైన క్రొత్తపద్ధతిని పరిశోధించుచున్నారు ఈయత్నమును గురించి మహాత్మాగాంధీగారు హరిజన పత్రికలో దిగువవిధము వ్రాయుచున్నారు –

రాట్నములలోను, ప్రత్తివిత్తులనుతీసే పరికరములలోను అనేక క్రొత్తమార్పులు ఇప్పుడు చేయబడుచున్నవి తేలికైన ప్రత్తివల్లను, శ్రద్ధగా విత్తులుదీయుటవల్లను, బాగుగా ప్రత్తి ఏకుటవల్లను చాలారోజులు పనిఇచ్చునట్టువంటి ఏకుట తయారగును ప్రత్తివిత్తులుతీయుటకు సులభమైన నొకవిధానమును ఎక్కువ ప్రయోజనకరముగా నుండునట్టిదానిని చేయుటకు వార్ధాలోని శ్రీరాధాకృష్ణ బజాజ్ గారిచే ప్రయత్నములు జరుపబడుచున్నవి ఖద్దరు అభిమానులు శ్రద్ధవహించి ఈపనిముట్టునందేమైన క్రొత్త మార్పులు కనుగొనుచో అట్టిపనిముట్ల నమూనాలు శ్రీరాధాకృష్ణగారికిపంపవలయు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపగోరుచున్నాను

కామశాస్త్ర గ్రంథముల సోదా

లాహోరు ఆగస్టు ౧౮ –

లాహోరులోని విస్ కెటురోడునందున్న పుస్తకముల దుకాణమును పోలీసువారు సోదాచేయగా కామశాస్త్రమునకు చెందిన "కామేసూత్రమ్" అను గ్రంథపు ౦౦౦ప్రతులు లభించినవి పుస్తకములుమాత్రము స్వాధీనము చేసుకొని, కార్నేషన్ ముద్రాక్షరాలనుగూడా సోదాచేయుగా పైగంథమునకు సంబంధించిన కొన్నిచిత్రకాగితములు లభించినవి

---

౭౬ సంవత్సరాల స్త్రీకి పండ్లు మొలచుట

హంగరి దేశమున అలెక్జాండెరు సిరిగులను వనిని భార్యకు ౭౬ వ యేట క్రొత్తగా ౧౮ పళ్లు మొలచినవి

అలిఘర్ విశ్వవిద్యాలయములో సమ్మె

అలిఘర్, ఆగస్టు ౧౫ —

మారిస్ హాస్టలునుండి ఒకవిద్యార్థిని విశ్వవిద్యాలయమువారు వెడలగొట్టినట్టి తదితర విద్యార్థులు కారణమడుగ, విద్యార్థి అలిఘర్ నుండి వెళ్లిపోయినతర్వాత చెప్పెదమని ప్రొవైస్ ఛాన్సలరు సమాధానమిచ్చెను తర్వాతవిద్యార్థులకు తెల్పబడలేదు కొన్నిదినములతర్వాత ౩౫౦ మంది విద్యార్థులు సమ్మెకట్టి విశ్వవిద్యాలయభవనమునకు వెళ్లుమార్గములు, భోజనగృహములను మూసివేసి ఎవరినిలోనికి పోనిచ్చుటలేదు ఈవిద్యార్థులనుచూచి హాస్టళ్లవిద్యార్థులుకూడా కలసినందున ఇప్పుడుసమ్మెలో ౧౦౦౦ మంది సంబంధపడియున్నారు విశ్వవిద్యాలయపు వంటశాలలలోని ఆహారములను నిరాకరించుచున్నారు ఈసమ్మెకు రెండుకారణములు, (౧) సెప్టెంబరు, అక్టోబరు నెలలలో వచ్చుచలికాలపు సెలవులు అగస్టు నెలలోనేఇచ్చుట, (౨) విద్యార్థిని వెడలగొట్టుటకు కారణము తెల్పకొనగోరుట పైరెండుకోరికలు నెరవేర్చునంతవరకు విద్యార్థులు ఎవ్వరిమాటను అంగీకరించమని ఖండితముగా చెప్పుచున్నారు విద్యార్థులు ఆజ్ఞోల్లంఘనము చేసిన తానుతన ఉద్యోగమును విడిచిపెట్టెదనని వైస్ ఛాన్సలరు అగు అబ్దుల్ హమీద్ గారు బెదరించుచున్నారు "ఈవిశ్వవిద్యాలయమునకు ఛాన్సలరు మననిజాం ప్రభువుగారుఅని ఎల్లరకువిదితమే!"

వంగరాష్ట్రమున క్షామము

కలకత్తా అగస్టు ౧౮.

వంగరాష్ట్రములో కఱవు సంభవించుచుండుటచే స్త్రీలు కట్టుకొనుటకు గుడ్డలులేక బాధపడుచుండుటగని శ్రీమతి అమృతకరుగారు ౧౫౦౦౦చీరెలను సహాయము చేసెదనని వాగ్దానము చేసి ఒకనెలలో ౯౦౦చీరెలను ప్రోగుచేసి క్షామపరిహార సంఘమువారికి పంపించియున్నారు

ఫెడరేషనులో సంస్థానముల స్థానము

బ్రిటిషు చక్రవర్తితో ఒడంబడిక పత్రము

ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషనుయొక్క ముసాయిదా

ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషనుయొక్క తాత్కాలికపు ముసాయిదా నవంబరు ౪వ తేదీనాడు పేపరులో ప్రచురింపబడియుండెను దరిమిలాను అది ౧౯౩౫ సం॥పు ఇండియా గవర్నమెంటు ఆక్టుకు అనుగుణముగా నుండునట్లు సవరింపబడెను దానిపై గావింపబడిన విమర్శలు విచారింపబడి సవరణలు చేయబడెను. సవరింపబడిన ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషను ఈ దిగువ నుదహరింపబడుచున్నది. సంస్థానాధీశ్వరులు దానినిత్వరలో చర్చించెదరను తలంపునది ప్రతిసంస్థానాధిపతికిని ప్రత్యేకముగా పంపబడుచున్నది.

సవరింపబడిన ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషను

ఫెడరేషను స్థాపనమున కంగీకరించుసంస్థానములును స్వతంత్రముగా నుండగలరాష్ట్రములును ఒక ఫెడరేషనుగా చేర్పడు సూచిన పార్లమెంటు ప్రతినిధులు, బ్రిటిష్ ఇండియా ప్రతినిధులు, సంస్థానాధిపతుల ప్రతినిధులుగల సభలో చర్చింపబడియుండెను. గనుకను, అంగ్లపార్లమెంటువారు, శాసనముద్వారా ఇండియాదేశపు ఫెడరేషనును యేర్పరుపవలెననియు, సదరు ఫెడరేషనులో సంస్థానములు చేరవలెననియు సభవారిసూచనలు సంకల్పించెను గనుకను, ౧౯౩౫ సం॥పు ఇండియాఆక్టులో ఫెడరేషను నిర్మాణమునకు యేర్పాటు గావింపబడెను గనుకను, కాని సార్వభౌముడు ప్రకటనద్వారా తెలుపువరకు సదరు ఫెడరేషను అమలులోనికి రాకూడదని ఇండియాఆక్టులో తెలుపబడెను. గనుకను, తగినంతమంది సంస్థానాధిపతులు ఫెడరేషనులో చేరుటకు అంగీకరించువరకు సార్వభౌముడు ప్రకటనగావింపజాలడు గనుకను, సంస్థానాధిపతియగు నేను ఫెడరేషనులో చేరుట కంగీకరించువరకుకూడ సదరుఆక్టు వర్తింపజాలదు గనుకను నేను భారత దేశముయొక్క క్షేమమునకుగాను గవర్నరు-రాష్ట్రములతోను, చీఫ్ కమిషనరు-రాష్ట్రములతోను, యితర సంస్థానములవారితోను ఒక ఫెడరేషనులో చేరుమనోద్యమముతో దిగువనుదహరింపబడిన ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషను వ్రాయుచున్నాను.

౧. సార్వభౌముని యంగీకారమునకు లోబడి ౧౯౩౫ సం॥ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్టుననుసరించి యేర్పరుపబడుచున్న ఫెడరేషనులో నేను చేరుదునని యిందు మూలకముగా ప్రకటించుచున్నాను. సార్వభౌముడు, గవర్నరు-జనరలు, ఫెడరల్ శాసనసభలు, ఫెడరల్ కోర్టు మున్నగుసంస్థలు ఫెడరల్ వ్యవహారములలో ఈపత్రముయొక్క షరతులకు లోబడియు ఆక్టునందలి అధికారములకు లోబడియు సంస్థానవిషయమున శాసనములు చేయుటకు నేను అంగీకరించుచున్నాను

(౨) ఈ ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ఎసెషనుననుసరించి ఈసంస్థానమునకు వర్తించుచుండియాక్టునందలి సెక్షనులను నాసంస్థానములో అమలుపరిచెదనని యిందుమూలకముగా ప్రకటించుచున్నాను

(౩) ఇందులో చేర్చబడిన మొదటిషెడ్యూలునందలి విషయములలో ఈసంస్థానమునకు ఫెడరల్ శాసనసభలవారు శాసనములు చేయవచ్చునని నేను అంగీకరించుచున్నాను. ఫెడరల్ శాసనసభవారును, ఫెడరల్ కోర్టువారును ఈ ఇన్‌స్ట్రుమెంటులోను, ఇందుతో పొందుపరుపబడిన షెడ్యూలులోను లేనియేవిషయములలో ఈసంస్థానము విషయమై శాసనములుగాని యితరచర్యగాని తీసుకొనవీలులేదని నేను ఉదాహరించుచున్నాను. మొదటిషెడ్యూలునందలి విషయములను నేను సూచించిన హద్దులననుసరించియే నా సంస్థానమునందు శాసనములుగాని, యితరచర్యగాని తీసుకొనవచ్చును.

(౪) ఇండియా ఆక్టునందలి ౧౪౩, ౧౪౫ సెక్షనులను అమలుపరచుటకు సంబంధించిన వివరములు రెండవ షెడ్యూలులో నుదహరింపబడినవి.

(౫) ఫెడరల్ శాసనసభవారి శాసనములని ఈఇన్‌స్ట్రుమెంటులో చేర్కొనబడినవానిలో ఇండియా ఆక్టునందలి ౪౨, ౪౩ ౪౪, ౪౫ సెక్షనులక్రింద గవర్నరు జనరలు చేయగల అర్డినెన్సులు, ఆక్టులు చేరియున్నవి.

(౬) ఈ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషనులో నున్నదేదియు ఈసంస్థానమునందు నాకుగల ప్రభుత్వమును తగ్గించదు. ఈ ఇన్‌స్ట్రుమెంటులో నేను అంగీకరించు దానివలనను, ఈ ఇన్‌స్ట్రుమెంటుననుసరించి ఫెడరల్ శాసన సభవారు చేయు శాసనములవలనను మాత్రమే నా సంస్థానముపై నాకుగల అధికారము నియమింపబడును.

(౭) ఈసంస్థానముపైగాని, సంస్థానాధిపతిపైగాని పార్లమెంటువారు అధికారము వహించునట్లును, శాసనము చేయునట్లును చేయగలవిషయములు ఈఇన్‌స్ట్రుమెంటులో నున్నవని తలపరాదు. రెండవ షెడ్యూలులో చెప్పబడిన షరతులు మార్చబడుటవలన ఈసంస్థానము ఫెడరేషనులో చేరుటకేమియు అంతరాయముండదు. ఇండియాఆక్టు అని ఈ ఇన్‌స్ట్రుమెంటులో ప్రస్తావించినప్పుడు సవరణలచేత మార్చబడిన ఆక్టుఅని అర్థము చేసికొనవలెను. కాని మరియొక ఇన్‌స్ట్రుమెంటుద్వారా ఈ సవరణను సంస్థానాధిపతి అంగీకరించినగాని అది సంస్థానమునకు వర్తింపదు.

(౮) ఇందులో చేర్చబడిన షెడ్యూల్లు ఈ ఇన్‌స్ట్రుమెంటులో అంతర్భాగముగానుండును

(౯) ఈఇన్‌స్ట్రుమెంటును సార్వభౌముడు అంగీకరించినప్పటినుండియు అది నన్ను బంధించును ౧౯ సంవత్సరములలోగా ఫెడరేషను యేర్పరుపబడనిచో అది రద్దగును.

(౧౦) ఈ ఇన్‌స్ట్రుమెంటును నేను నావారసుల పక్షమునను, నాతరువాత రాజ్యమునకు వచ్చువారి పక్షమునను చేసికొనుచున్నాను. కనుక సంస్థానాధిపతియని వాడినప్పుడు నావారసులు, నాతరువాత రాజ్యమునకు వచ్చువారు అనియున్నను.

[అ] ఈసంస్థానమునకు వర్తించు ఫెడరల్ శాసనసభవారి శాసనములు నాచేతను, నాఉద్యోగీయులచేతను పరిపాలింపబడవలెనని నేను యిచ్ఛగించుచున్నాను గనుకను, యిందుకు గాను ఒక ఒడంబడికయొక్క షరతులు నాచేతను, గవర్నరు జనరలుచేతను అంగీకరింపబడినవి, గనుకను, యీషరతులు యిందుతో పొందుపరుపబడిన షెడ్యూలులో ఉదహరింపబడినవి గనుకను, సదరు షెడ్యూలు అమలుపరుపబడునను వాగ్దానముపై నేను ఫెడరేషను స్థాపనమున కంగీకరించుచున్నాను అమలు చేయబడినప్పుడే మొదటిషెడ్యూలు ఈ ఇన్‌స్ట్రుమెంటులో అంతర్భాగముగా తలంపబడవలెను. తరువాతముగా నది అమలుచేయబడును.

[ఆ] ఇండియా ఆక్టునందలి అరవభాగము ౧౩౦ నుండి ౧౩౫ సెక్షనులు నీటిపన్నుయిని అమలుపరచుటకు సంబంధించినవి. ఈ సంస్థానమునకు వర్తించవు.

౩ ఈనా ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఎసెషను నంగీకరించుచు ఆక్టునందలి ౨౦౫ సెక్షను (౧ సబ్‌సెక్షను)నందలి షరతులు నా క్రింది ప్రాంతమునకు వర్తింపవని ప్రకటించుట సార్వభౌముని యుద్దేశ్యమని నాకు తెలుపబడినది. గనుక సార్వభౌముని ప్రకటనపై ఈ ఇన్‌స్ట్రుమెంటు ఆధారపడియుండునని యిందు మూలకముగా నేను ప్రకటించుచున్నాను.”

—ఆంధ్రపత్రిక తర్జుమా.

బ్రహ్మాండములైన వఱదలు

ఉత్తరహిందూస్థానము, బర్మాలలో

అపార ధనప్రాణనష్టములు

లక్నోలో

లక్నో ఆగస్టు ౭ —

లక్నో చుట్టుప్రక్కల జిల్లాలలో వర్షము విపరీతముగా నుండుటచే వఱదలు తగ్గలేదు గుంతినదిలో నీరు క్రమేణ పొంగుచు నేయున్నది లక్నోకు సమీపములో నున్న కొన్ని గ్రామముల ప్రజలు ౧౦౦౦౦ మంది నీటిలో మునిగిపోయి వారు అధికారులు శ్రద్ధతో వారిని రక్షణ చేయుచున్నారు వీధులలో ర ఆడుగు లనీరున్నది స్వాతంత్ర్యకమైన చటార్ మంజిల్ సాహిత్యములు కేసరముల కూలు నేకాల ఆవి తేలుచున్నారు ఈవఱదలకుతోడు అన్ని జిల్లాలలో మలేరియావ్యాధికూడా వెలసెను న్నది.

ఆగస్టు ౮ —

ఈరోజు ఎడతెరిపిలేకుండా వర్షముకురిసిన ది. ఇండ్లుకూలినవి పురపాలక సంఘమువారు ౧౫౦ ఇండ్లుకాలీ చేయించిరి ప్రస్తుతము లక్నోనగరము ద్వీపముగా చూచుటకు తోచుచున్నది. విశ్వవిద్యాలయము మూసివేయబడినది ప్రజలకు, పశువులకు ఆహారములేదు కలకత్తా హిందూఆనంద ఆశ్రమమువారు నష్టపరిహారసన్నాహము చేయుచున్నారు.

లక్నో, ఆగస్టు ౧౦ —

౧౫ రోజులపైగా నీటిలో మునిగిపోయి రహింబస్తీవారలు నిరాధారులకు చాలా [illegible]ము చేయుచున్నారు వీరు పశువులకు, [illegible] ఆహారము ఇచ్చుచున్నారు. దేరాలు [illegible] ప్రజలకు తావాసము చేయున్నారు [illegible] [illegible]రము నకు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము [illegible] ౨౦౦౦౦లు సహాయము చేసిరి. ఇదివర [illegible] చేసిన సహాయముతో మొత్తము ఇంతవరకు ౨౫౫౦౦ సహాయము చేసిరి.

లక్నో, ఆగస్టు ౧౧ —

ఈనగరమున ఇంకొన్ని ఇండ్లుకూలినవి ఇద్దరు స్త్రీలు మరణించిరి లక్నోనగరము చాల భాగము నీటిమయమైనది. వీధులలో పడవల ద్వారా ప్రయాణములు సాగుచున్నవి పడవలను కడవలద్వారా దాటుటకు ప్రభుత్వమువారు ఆటంకపరచుచున్నారు మిర్జాపూరులో ౨౫ అంగుళములవర్షము కురిసినది.

రంగూనులో

ఆగస్టు ౧౧ —

ఆకస్మికముగావచ్చిన వఱదలచే స్టేషనుల మధ్య రైల్వే రైళ్లు నీటిలో మునిగినవి రైల్వే ప్రయాణము బొత్తిగా ఆగిపోయినందున టపాలవారు అంచెలమీద తీసుకొని వచ్చుచున్నారు

రాంచి ఆగస్టు ౧౩ —

హైనిగర్టు తెరిచినందున సరన్ జిల్లా నీటిమయమైనటులను, ఎలక్ట్రిక్ పనులుచేయుచున్న ఆగిపోయినటులను, గంగా గోదావరుల [illegible] [illegible] ఆందోళన పడవలనివాసపర [illegible] [illegible] పోలీసు [illegible] [illegible] [illegible]

పాట్నాలో

పాట్నా, ఆగస్టు ౮.—

గంగానదినీరుపొంగి పొంగి రోడ్డుపై ౫ అంగుళములనీరు చేరినది ఇంతవరకు ప్రాణహానిగాని, ఆస్తినష్టముగాని కలుగలేదు ప్రజలను రక్షించుటకు కొంత అధికారులు సిద్ధముగా నున్నారు

పాట్నా ఆగస్టు ౯ —

దియారలో మొత్తమైన ఆరుగ్రామములు నీటిలో మునిగినవనియు ౫ గురు నీటిలో మునిగి మరణించిరనియు, పరిస్థితులు చాలా భయంకరములుగా ఉన్నవనియు తంతివార్తలచే తెలియుచున్నది చాలా ప్రాంతములలో ౧౦౦ గ్రామములు నీటిలో మునిగినవి ఇక్కడి ప్రజలకు బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీనుండి బాబురాజేంద్రప్రసాదుగారు కొంతడబ్బు పంపించిరి కొన్ని రైల్వేరోడ్లుకూడ చెడిపోయి ప్రయాణముల కాటంకము కలుగుచున్నది పాట్నా జంక్షనువరకు నీరు చేరినది

ఆగస్టు ౧౧ —

భక్తియారుపూర్‌లో పశువులు నిలువులోతు నీటిలో ఉన్నవి. వీటినికాపాడుటకు స్థలముకొరలేదని బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీవారు కొకతంతివార్త పంపినటుల తెలియుచున్నది చాప్రాపట్టణములో కొంతభాగము నీటిచే మునిగినది. చాలాగ్రామములచుట్టు నీరు ఆవరించియున్నది

కలకత్తాలో

కలకత్తా, ఆగస్టు ౧౦ —

బ్రహ్మపుత్ర ఉపనదియగు డికోనదిగట్టు తెగి సిబ్సాగరముకు పట్టణము నాశనమై పెను ప్రమాదమైనది గండిపూడ్చుటకు శక్తివంచనలేకుండా ప్రయత్నించిరి కాని ఫలితముదక్కలేదు మలోగిరి, సిబిసాగర్ స్టేషనులమధ్య రైలుగట్టు ఆగిపోయినవి గోదావరి పద్మనదులు పొంగినంతనే ఆరుగ్రామముల ముంచివేసినది నదిలో నీరుపడిగా ప్రవహించుటచే ఒకపడవ మునిగి ౫ గురు మరణించిరి తతిమ్మావారలను పడవవాండ్రు రక్షించిరి. ఫోరుస్టేషన్ నీటిలో మునిగినది ౪౦౦ ఇండ్లుకూలినవి. కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు పన్నాలాల్‌గారు నష్టపరిహారమునకు రు ౫౦౦ విరాళమొసంగిరి

కాశిలో

కాశీ ఆగస్టు ౧౧ —

చంద్రప్రభానది వఱదలచే ౩౦ గ్రామములు మునిగిపోయినవి వఱదనీటి మట్టమైనప్రాంతము ౧౦౦ చదరపుమైళ్లుగలదు కొన్ని ౨౦ మైళ్లపొడుగున నీటిలో మునిగినవి గ్రామస్థుల రక్షించుటకు పడవలను పంపుచున్నారు చకియా తాలూకా పూర్తిగా మునిగినది [illegible] గ్రామమున ౭ రోజుల ౨౦౦ ఇండ్లుకూలినవి ప్రజలకు నిలువనీడలేదు వీరలకు సహాయముకొరకు కాశీయూ సెంట్రల్ రిలీఫుకమిటీవారు ఆందోళన పడుచున్నారు

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందానంబరు తెలుపవలెను. లేనిచో జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

భాయీ పరమానందుగారిని ఉపన్యసించ నీయకపోవుట

పండిత జవహరులాలుగారి అభిప్రాయము

కొన్నాళ్ళకిందట ప్రజలు భాయీపరమానందు గారిని ఉపన్యాసమిచ్చు అవకాశము లేకుండుట చేసిరనువిషయమునుపై పండిత జవహరులాలు గారు తమ అభిప్రాయమును ఈవిధముగా ప్రకటించుచున్నారు:—



పం. జవహార్ లాల్ గారు

"ప్రజలు భాయీపరమానందుగారికి ఉపన్యాసమిచ్చు అవకాశము లేకుండ చేసిరని తెలిసి నేను చాలా దుఃఖించుచున్నాను. పరమానందుగారు కైక్లకుపోయిన కాంగ్రెసు స్త్రీలపై దోషారోపణపూర్వకముగా ప్రజలకుకోపము నాటుకొనిపోయినది కాంగ్రెసు ప్రజలకు కోపము కలిగించినదమటలో నాశ్చర్యమేమియు లేదు. ఇటీవల స్త్రీలు స్వాతంత్ర్యోద్యమములో చేసినకృషికంటె యెక్కువ ఉత్సాహకరమైనదేదియు లేదు. కాని ఉపన్యాసకుని అభిప్రాయములకు సభికులు అనుకూలింపవచ్చును, ప్రతికూలింపవచ్చును, ప్రశ్నలడుగవచ్చును, కాని అభిప్రాయములు భేదించినంతమాత్రమున పరమానందుగారికి ఉపన్యాసమిచ్చు అవకాశమియ్యకపోవుట మిక్కిలితప్పు పనియగును. ఇతరులతో మన మెంత భేదించినను మనకెంతవాక్స్వాతంత్ర్యముండవలెనని కోరుదుమో అంత వాక్స్వాతంత్ర్యము వారికికూడా నొసంగవలసియుండెను."

—

సమకాలికాభిప్రాయము

దేశభాషలలో బోధ

దేశభాషల మూలముననే భాషేతరవిషయములన్నియు బోధింపబడవలెనను వాదము చాలకాలముగా బాగుగా నాటుకొనినది. ఉస్మానియా విశ్వవిద్యాలయము ఇందులకు మార్గదర్శకమైనది. అచట నీ పద్ధతి జయప్రదముగ జరుగుచుండెను. అందులకొర్పు హైదరాబాదు ప్రభుత్వ కార్యదర్శి అలియావజూనుగారు గావించిన ప్రసంగమునందలి యంశములు గమనింపదగినవి. హైదరాబాదులో ప్రభుత్వ వ్యవహారములు ఉరుదులో జరుగుటయు, అధికసంఖ్యాకుల సామాన్యభాషయగుటయు విద్యాలయములందు వాడబడుటయు గాక ప్రత్యేకముగా ఒక విశ్వవిద్యాలయమును స్థాపించినందులకు వారు ప్రశంసనీయులగుచున్నారు. అలియావజూనుగారు చెప్పినటుల యీవిధానమువలన విద్యావంతులకును, జనసామాన్యమునకు గలభేదము పోయి యైక్యభావమును కలుగుచుండెనని యంగీకరింపవలసియున్నది. మాతృభాష పర్యవసానముల నభివృద్ధియై ఉన్నతవిద్యనంతను తద్వారా నేర్చుకొనునపుడు తాము నేర్చుకొనిన యంశముల నన్నింటిని జనసామాన్యమునకు వారికి వలసినభాషలో తెలియజెప్పుట కెక్కువ వీలుగనుండగలదు. అందువలన ఇంగ్లీషుభాషను నేర్చుకొనవద్దని యెవరును జెప్పరు. ఆ భాషలో ప్రాశస్త్యగ్రంథములను చదివి యాయంశములను తెలుసుకొన్నపుడే సర్వతోముఖముగ జ్ఞానమభివృద్ధికాగలదు. అవిషయములను దేశభాషలలోనికనువదించుటవలనను కొంతవరకు తెలుసుకొనగల్గెను మొన్నిటివరకు గ్రంథములు జరుపబడియున్నవి. అయినను మాతృభాషనుమ రచిపోకుండ ఆ భాషలను మాతృభాషలో తెలుపుటకు చేతగాకుండపోయిన యీసమయమున నియుక్తమును భాషాన్యాప్తికి అక్కరకు రాగలదు. విశ్వవిద్యాలయములు భాషాప్రయుక్తముగ నేర్పడినయెడల యీప్రయత్నము సఫలమగుట సులభము. అందులకు భాషాప్రయుక్తముగ రాష్ట్రములను యేర్పరచవలసియున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయమున నిప్పుడిప్పుడే కళాశాలతరగతులలందు ఆంధ్రమునదే భాషేతరవిషయములందు బోధనము చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. అవిత్వరలోనే యారంభముగా వచ్చును. కాని ఆంధ్రరాష్ట్రము సిద్ధించినపుడే భాషయు నన్నతి గాంచుననియు ప్రోత్సాహమును సర్వవిధముల గనుమననియు మా నమ్మకము. అందులకు ఆంధ్ర మహాశయు లందరును అన్నిమండలముల వారును తోడ్పడవలసి యున్నది.

—

విచిత్ర విశ్వాసము

మారువాడి దేశమందు పాలీ గ్రామములో నివసించుచున్న "ఢోండ్" అను పేరుగలిగిన యొక కుమ్మరివానితో "కలియుగములో—రామాపేర్" పూర్వ మొకప్పుడు మారువాడిదేశములో గతించిన తృతియపీరులు మరల సాక్షాత్కరించునని యొక మహాశయుడు చెప్పెనట. అతనిమాటపైన విశ్వాసముంచి ఇప్పటికి ౨౫ దినములనుండి అన్నపానీయములు వర్జించి కఠినోపవాసవ్రతము చేయుచున్నాడు. అతని వాక్శక్తి యేమాత్రము క్షీణించలేదు. అతడు 1. "గుర్రాలచే తయారుచేసిన సుర్రము గడ్డిమేయునని" యు 2. కుంకుమపాదములు యెక్కడ పుట్టునవి" యని మొదలుగాగల కొన్నిప్రమాణములు చేసినాడు. పైపరితులు 6 అగ్నువ తేట స్థిరించునని చెప్పియుండెను. కాని 12 తేదీన తప్పక జరుగునని చెప్పుచున్నాడు. ఈ అద్భుతము చూచుటకు ప్రజలు వేలకొలది స్త్రీ పురుషులు అక్కడకు వచ్చుచున్నారు.

—

వాతము

(త్రిదోషములలో ప్రథమగుణము)

వ్యాసకర్త -

డాక్టర్ పి. బి. ఏ. ఆచార్యగారు, ఏ. ఐ. ఏ. వి.

(హైదరాబాదు ఆయుర్వేద వైద్యసంఘ ఉపాధ్యక్షులు)

త్రిదోషములలో మొదటిదగు వాతము పంచభూతములలోను వాయు ఆకాశ భూతముల భాగకలది. కంటికి కనుపడని వస్తువుయొక్క ఆకారము నిర్ణయించుట కష్టము తర్కశాస్త్రమునందు వాయువు నిర్వచించిరి "రూపరహిత స్పర్శవాన్ వాయుః" అనగా ఆకారము లేదు కాని స్పర్శకలది కంటికి కనుపడనంత మాత్రమున ఏట్టివస్తువునుగాని లేదని నిర్ణయించుటకు వీలులేదు. అంతియేగాక వాతము శరీరమునకలదనుటకు దాని కర్మలే ఆధారములు. విద్యుచ్ఛక్తి మనకంటికి కనుపడునదియా? అట్టి అప్రత్యక్ష వస్తువైనను విద్యుచ్ఛక్తి వలన ఎన్నియో అద్భుతకార్యములు జరుగుచున్న, దీనినెట్లు లోకమునకలదని నిశ్చయించెదమో, అట్లే వాతమును "యోగాత్మకకర్మ" వలన శరీరమున కలదని అంగీకరించవలెను తార్కికుల మతానుసారము ఏవస్తువునైనను అనుమానము ఉపమానములవల్ల నిర్ణయింపవచ్చును అట్లనుమానమువల్ల నిర్ణయింపబడువస్తువు కేవలమాత్మానుభవ్యమే, ఆట్లేవాతము కేవలము ఆత్మకే అనుభవమున తెలియును. ప్రపంచమున గాలిలేదని ఎవరును చెప్పజాలరు. ఏలనన అది స్పర్శవలన తెలియుచున్నది ఆట్లేశరీరమున అట్టి వాతముయొక్క గుణకర్మలు అనుభవమున తెలియుచున్నవి కనుకనే వాతముకలదని నిర్ణయించవలెను.

వాత గుణములు

చాలాకాలమునుండి ఆయుర్వేదజ్ఞులు వాతముయొక్క అస్తిత్వమును తెలుసుకొనుటయేగాక వాతగుణములను కర్మలను చెప్పియున్నారు. ఆకారము లేకపోయినను, గుణములు కలిగియుండుటవల్లనే ద్రవ్యలక్షణ మైయున్నది అట్టి శారీరకవాతముయొక్క గుణములనుగూర్చి విచారింతము.

వాతమునకు రూక్షగుణము (ఎండిపజేయుట) లఘుగుణము (తేలికనగుట.) శీతగుణము (చల్లదనము) ఖరగుణము (గరుకుదనము) సూక్ష్మము (సూక్ష్మనాడులయందుకూడ సంచరించునది) చలగుణము (కదలు స్వభావము గలది) అనుగుణములుకలవు, మనశరీరమునకు పైగుణములు కలుగకనే ఆదివాతదోషమువల్లనే కలిగినదని చెప్పవలెను ఈగుణముల దివాతము కలిగించుచుండును ఈగుణములను, సామాన్యస్థితిలో వాతమున్నపుడు శరీరమున కట్టివాధయేమి కలుగకుండునట్లుగా కలిగించును వాతము ప్రకోపించినపుడు పైగుణములచే శరీరములో విస్తారముగా చూపుచుండును.

వాతస్థానము

ఇంతవరకు వాతమున్నదనియో దాని గుణకర్మలెట్టివియో తెలిసికొంటిమి, ఇంక దానిస్థానమెచ్చటనో తెలుసుకొనవలెను, నిజమునకువాతము సర్వశరీరములో సంచరించునదైనను దానికి ప్రధానస్థలమొకటిగలదు. నాభికిక్రింద పొత్తికడుపున మండుటయే ఇంద్రియములనని చెప్పబడు ఆవయవమే దీనికి ప్రధానస్థానము, అచటినుండియే సర్వశరీరము వ్యాపించును, శరీరమంతయు సంచరించువాతమునకు పూచటనుండియే [illegible] చేయును.

వాతభేదములు

వాతము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఐదువిధములు, ప్రాణాది భేదములు [illegible]

వాతోమ్నాయః" . అను సూత్రముప్రకారము ౧ ప్రాణవాతము, ౨ వ్యానవాతము, ౩ అపానవాతము ౪ సమానవాతము, ౫ ఉదానవాతము. అవి వాతములు ఐదు (౫) విధములు

ప్రాణవాతము

" ప్రాణోత్ర మూర్ధగః ఉరఃకంఠచరోబుద్ధి హృదయేంద్రియచిత్తధృక్" అను సూత్రము ప్రకారము వాతభేదములలో నొకటగు ప్రాణవాతము శిరస్సునందుండి, వక్షస్థలమునందును, (రొమ్ము) కంఠమునందును, సంచరించుచు బుద్ధిహృదయము ఇంద్రియములు మనస్సు మొదలగువాటిని ధరించియుండును వీటికి వికాసముకలిగించును

౨ వ్యానవాతము

"వ్యానో హృదిస్థితః కృత్స్న దేహచారి మహాజవః"

అనుటనుబట్టి ఈవ్యానవాతము హృదయమునందు నివాసముగనుంది సర్వశరీరము మహావేగముగ సంచరించును,

౩ సమానవాతము

"సమానోగ్ని సమీపస్థః కోష్ఠేచరతిసర్వతః"

అనుటవలన సమానవాతము జఠరాగ్నికి సమీపమునందుండి [అనగా గ్రహణియందు] కోష్ఠమువందంతటను సంచరించును (కోష్ఠముఅనగా గళద్వారము మొదలు గుదము చివరవరకుండు మహాస్రోతస్సు).

౪ అపానవాతము

"అపానో పానగః శ్రోణిబస్తిమేఢ్రోరుగోచరః

అని చెప్పుటవలన అపానవాతము ఉండుకము (పెద్దప్రేవు) నందుండి పిరదులు, గుదము, బస్తి [మూత్రాశయము], మేఢ్రము [అంగము], తొడలు మొదలగువాటియందు వ్యాపించియుండును.

౫ ఉదానవాతము

"ఉరస్థానముదానస్య నాసానాభిగళాంశ్చరేత్,

అనుటవలన ఇదిరొమ్మునందుండి నాసయందు బొడ్డునందు, కంఠమునందు సంచరించుచుండును.

కర్మభేదములు వ్యానవాతము

ఇది హృదయమునందుండి సర్వశరీరము ఎల్లవేళల సంచరించుచుండు అతివేగముగలది దీనికి శరీరముతోని ప్రతిభాగముతోను సంబంధముండును ఆత్మచేప్రేరితమై మనస్సుచేత సర్వేంద్రియవ్యాపారములను ఈవ్యానవాతమే చేయించుచుండును నడచుట, మాట్లాడుట మొదలగు అన్నికర్మంబులను చాలవరకు ఈ వాతమువల్లనే జరుగుచుండును వాదభేదములలో, త్రిదోషములలోను సర్వప్రధానమనబడు నదీవాతమె

కర్మభేదము సమానవాతము

సమానవాతము జఠరాగ్నికి సమీపమున గ్రహణియను ఆశయమునందుండి అన్నకోష్ఠమంతయు సంచరించును తిన్నయాహారమును జఠరాగ్నివద్దకు చేర్చును.జఠరాగ్నియొక్క స్పర్శను కలిగించి జీర్ణమగునట్లుచేయును. జఠరాగ్నియొక్క తీక్ష్ణతను, శక్తిని సర్వదాకాపాడుచుండును, జీర్ణమైనఅన్నము అగ్న్యాశయమునుండి అంత్రములవరకు వ్యాపింపజేసి మలమూత్రములను వేరుచేసి [ధాతువు] విడదీయును.

అపానవాతము

ఇది [illegible] [illegible] తుచ్ఛమును, మల మూత్రములను యుక్తకాలమున బయటకి తీయుచుండును. స్త్రీలకు ఆర్తవమును, పిండమును గర్భాశయమునుండి యుక్తకాలమున బయటకు తీయుచుండును అజీర్ణమువలన అప్పుడప్పుడు కలుగు దుర్వాయువును బయటకి త్రోయుచుండును

ప్రాణవాతము

ఇదిబుద్ధిని వికసింపజేయును హృదయమును స్వక్రమముగ మార్గమున నడుపుచును ఇంద్రియములచే పనిచేయించును మనస్సునకు చక్కగా దప్పుకు తుమ్ము తుమ్ము, త్రేన్పులు మొదలగుపనులను చేయించును. ఉచ్ఛ్వాసనిశ్వాసలను అన్నిప్రదేశమును చేయించును

ఉదానవాతము

ఇది రొమ్మునందుండు అచటినుండి వ్యాపించి మాట్లాడించుట ఉత్సాహము, బలము, వర్ణము మొదలగ పనులను చేయించుచుండును.

ఈవిధముగ శరీరమున వైదురికములవ్యాపించి తమకై ఏర్పాటు చేయబడిన పనులను నిర్వర్తించుచు శరీరమును జీవింపజేయును కనుకనే వాతము కూడ శరీరమునందలి ప్రాణశక్తులలో నొకటియైయున్నది

ఇట్లు వాతభేదములను వాటి భిన్నభిన్నకర్మలను వివరింపబడినవి.

ప్రకుపితవాతము

కొన్ని సమయములలో వాతము స్వప్రమాణముకంటె ఎక్కువైపోవుట జరుగుచుండును. దానినే ప్రకోపమందురు ఆటిసమయమునలలోనిది అత్యద్భుతములగు పనులను చేయుచుండును. కీళ్లనుబిగపట్టును అస్థులను పగలగొట్టును సంధులను విడదీయును అంగములను పీడింపజేయును, శరీరము తిమ్మిరియొక్కను గర్భమునశించును అంగములువిరిగిపోవును నిద్రను పాడుచేయును ప్రలాపమునుపుట్టించును. శరీరము అదరును. అవయవములు ముడుచుకొనిపోవును ఇంకను అనేకవ్యాధులనుకూడ అట్టి ప్రకోపకాలముననే కలిగించును

ప్రకోపకారణములు

మనముభుజించు ఆహారములో మొత్తము ఆరు రుచులుకలవు మధురము, అమ్లము, లవణము, తిక్తము కటు, కషాయరసములు వీటిలో కడిమూడింటివలనను [తిక్తము-చేదు కటు-కారము,కషాయము-వగరు రసములచే] వాతము ప్రకోపించును అట్లే మొదట మూడునగు మధుర-తీపి, అమ్ల-పులుపు, లవణ-ఉప్పు ఈరసములచేత వాతముతగ్గును కావుననే ఆహారమును తినునప్పుడు ప్రకోపప్రశమనములు కలుగుచుండును.

చయ, ప్రకోప, ప్రశమనములు

ఋతుభేదము ననుసరించి దీనికిమూడు అవస్థలున్నవి

"చయప్రకోపప్రశమా వాయోర్గ్రీష్మాదిషు త్రిషు" అష్టాంగ హృ

అనువచనము ననుసరించి వాతమునకు గ్రీష్మఋతువునందు చయావస్థయు, వర్షఋతువునందు ప్రకోపావస్థయు శరదృతువులో ప్రశమావస్థయుకలుగును.

శరీరవ్యాప్తి

ఇది స్వస్థానమునుండియే శరీరమంతయు వ్యాపించి శిరా,ధమనీ, నాడీ స్రోతస్సులనబడువాటిమూలా సర్వశరీరమువ్యాపించును ఇట్టి తనసంచారమున కడ్డుతగిలినచోట వనబలమును చూపించి వ్యాధికలిగించును. చికిత్సలకుప్రయోగ మీదగాని వశపడదు దివాంత, నిశాంత భోజనాంతములయందును వార్ధక్యమును గీష్మఋతువును వ తమునకు అనుకూలములు.

— —

జీయము, మరియు జనులలో చాలమంది సంపూర్ణముగ అవిద్యలో నున్నారనుసంగతి జ్ఞాపకముంచుకొనవలెను కాబట్టి ఉత్త మొండిపట్టుచేతను, యుక్తాయుక్త వివేచనచేయుటకు ఇష్టపడనిదియు, వారలపై భిన్నలిపు లను అంటగట్టుట అత్యహాకార్యమే యగును

[౧ వ పేజీ తరువాయి]

ఇతరభాషను స్వీకరించుట, ఈవిలేఖకుడు చెప్పినఅభిప్రాయమే నాకును తమిళదేశములో పలుమారులు చేసిన పంచారములో కలిగినది. కాని తర్వాత నాకు ఆరాష్ట్రములో పరిస్థితులు కొంత బాగుపడినట్లు కనపడినవి ప్రతి గ్రామములోను విద్యావంతులు సామాన్యజనులతో కలియుగోపచు, కలియుచు ఉండవలసిన అవసరమును గ్రహించుకొనిరి. రెండుభాషలలో కేవిని గ్రహించవలెనను విషయమువచ్చినపుడు ఎట్టిశ్రమగాని లేకయే రాష్ట్రముయొక్క మాతృభాషనే స్వీకరించు అలవాటు అతివేగముగ వ్యాపించగలదు

సందర్భవశమున మన విలేఖకుడు ఏది సర్వసామాన్యభాషగా నుండవలెనను విషయమున ఇంగ్లీషుకును, హిందీ-హిందూస్థానీకిగల పోటీని ప్రశంసించియున్నాడు. నేను ప్రజాహిత జీవరంగము ప్రవేశించినది మొదలుకొని. ఎప్పుడుగాని అఖిలభారతభాషగా ఇంగ్లీషు ఉండజాలదనియు. హిందీ (అనగా హిందూస్థానీ, ఉత్తరమున లక్షలకొలది హిందూముసల్మానులు మాట్లాడుభాష) యే అట్లుండగలదనియు స్పష్టముగానమ్మిచు ఆదేమాట అందరికిని చెప్పుచున్నాను. ఇంగ్లీషును అఖిలభారతభాషగా గౌరవించయున్నందుటవలన ఇంగ్లీషు చదువువారలకును, సామాన్యజనులకును మధ్య శాశ్వతమైన సంబంధరాహిత్యమేర్పడి, దేశముయొక్క సాధనీయము సిద్ధించుటకు అటంకము లేర్పడును. మన విజ్ఞానములో ఇంగ్లీషుకును ఒక స్పష్టమైన స్థానముగలదని నేను పలుమారులు స్పష్టముచేసియున్నాను మన పరిపాలకుల లక్ష్యమును తెలిసికొనుటకును, పాశ్చాత్యభూఖండమునంతయు ఎరింగి, ఆ ఖండములోని ఉత్తమములైనవానినన్నిటిని భారతదేశమునకు అందజేయుటకును పాశ్చాత్యభూఖండములో విశేషముగ తెలిపియుండు ఇంగ్లీషుభాషను మనలో కొద్దిమంది నేర్చుకొనవలెను కాని అంతకంటె వేలకొలదిరెట్లు ఎక్కువమంది భారతీయులు, చదువురాని సామాన్యజనులు విద్యావంతులతో కలియుచుండవలెనన్న, హిందీ-హిందూస్థాని నేర్చుకొనవలెను

రాష్ట్రముయొక్క మాతృభాషకంటె ముందు హిందీ నేర్చుకొనవలెనని ఉపదేశించిన నేరము నాకంటగట్టుటలో ఈవిలేఖకునికినాఅభిప్రాయము ఎంతమాత్రము బోధపడలేదని తెలియుచున్నది నాసిద్ధాంతము నదను, ఆచరణను ఈసందర్భమున దూరమేమియులేదు. మాతృభాషకు ప్రథమస్థానమీయవలెనను సిద్ధాంతమును నేను సంతోషముతో ఆమోదించుచున్నాను.

లిపి విషయములో ఈవిలేఖకుని భయము న్యాయమే. అయినను, నేనీఅభిప్రాయము కలిగియున్నందుకు క్షమాపణగోరను. సంస్కృతమునుండి దిగినట్టి లేక సంస్కృతములో ఎక్కువసంబంధము గలిగినట్టియు, భిన్నభాషలకు ఒకటేలిపి యుండవలెను అదిదేవనాగరియే ఉండవలెను. ఒకరాష్ట్రమువారలు ఇంకొకరాష్ట్రమువారల భాష నేర్చుకొనుటకు లిపిభేదములు ఒక అవసరమైనఅటంకములు ఒకేజాతీయరాజ్యము కాని యూరోపులో నూతన అంతటను ఒకేలిపి వాడుచున్నారు. ఒకేజాతి రాజ్యముఅని చెప్పకొనుటయేగాక వాస్తవముగకూడ ఒకేజాతి రాజ్యమైనట్టి భారతదేశమునకుఒకలిపి ఎందుకుఉండరాదు?ఒకేభాషకు దేవనాగరిని, ఉర్దూనురెండింటిని ఉంచవలెనని నేనుఅనుకొనుట విరుద్ధ ప్రలాపమేనని నాకును తెలియును కాని ఈవిరోధమునకు నామూఢత్వము కారణముకాదు ఇపుడుహిందువులకును ముసల్మానులకును సంఘర్షణ యున్నది హిందువులును ముసల్మానులును అందువలన ఒకరొకరియెడ సౌఖ్యమైనంత ఎక్కువ ఆదరణను సహనభావమును చూపవలసి యున్నది. కాబట్టే దేవనాగరియు, ఉర్దురెండునుపనికివచ్చునట్లు అంగీకరించవలెనంటిని అదృష్టవశమున భిన్న రాష్ట్రములమధ్య అట్టి సంఘర్షణ లేదు. కాబట్టి ఈరాష్ట్రములను ఒక్కవిధమునగాక అనేకవిధముల ఇప్పటికంటె ఎక్కువసహయోగము చేయునట్టి సంస్కరణము అఖిలం

తనమాతృభాషాభిమానము లేనివాడు ఏ తీయుని ఏమనవలెను? ఆతని జాతీయుడని చెప్పదగునా???

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ సరకులప్రకటనకు స్థానము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 20—8—1936 | No. 30

ఆంధ్రదేశ బ్రాహ్మణ శాఖలు

శాఖలనుబట్టి ఆంధ్రాభిమాన భేదములు

వ్యాసకర్త:—అంగీరసుడు

ఆంధ్ర రాష్ట్రములోని బ్రాహ్మణులలో ఎన్ని అంతర్భాగము లున్నవో యోచింతము (గోడలు క్రిందకట్టిన వర్ణవ్యవస్థలో నాకు నమ్మకము లేదు లెండి—కాని నేను సనాతన ధర్మవాదినే.)

ఆంధ్ర బ్రాహ్మణులలో స్మార్తులు, వైష్ణవులు, మాధ్వులుఅని మూడు ముఖ్యభాగములుగా నున్నవి. మధ్వమతస్థులు చాల మంది కన్నడము, కొద్దిమంది మహారాష్ట్రము మాట్లాడువారు ఉడిపి ప్రాంతములనుండి వచ్చి రాష్ట్రమంతటను వ్యాపించిరి. కాని, వైశాఖ, తూర్పు పడమర గోదావరి, కృష్ణ, గుంటూరుజిల్లాల మధ్వులకు మాతృభాష తెలుగుగా మారిపోయినది. గుంటూరులో అచ్చటచ్చట కన్నడము మాట్లాడువారున్నారు. నెల్లూరు, కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, చిత్తూరుజిల్లాల మధ్వులు కన్నడము ఇంట్లోమాట్లాడినను, ఆంధ్ర సాంప్రదాయములనే అలవరచుకొనుచు, ఆంధ్రులమని గర్వించుచున్నారు. వీరు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణమున కనుకూలురే.

వైష్ణవులు అనేక తెరగులుగానున్నారు. ఆంధ్రవైష్ణవులు కేవలము తెలుగు మాట్లాడెదరు. ద్రావిడులనబడువారు కొందరు యింకను తమిళమును మాట్లాడుచున్నను, మరికొందరు తెలుగును అవలంబించిరి. చిత్తూరు, తిరుపతి, కొంతవరకు కడప వైష్ణవులు, ద్రావిడులమని గర్వించుచు ఆంధ్ర రాష్ట్రమునిన వ్యతిరేక ప్రచారమును గావించుచున్నారు. వైష్ణవులలోని పలు తెరగులలో భోజనప్రతిభోజనములు లేకున్నవి.

స్మార్తులు ఎన్ని తరగతులో లెక్కయేలేదు అయినను నాడులు. వేగినాడు చాల చిన్నశాఖ. వీరిప్రధానస్థానము (రెండువందలయిండ్లు) ముంగండ అగ్రహారము (తూ. గో.) విశాఖపట్నం జిల్లాలో సుమారు రెండువందల కుటుంబములు వివిధగ్రామములలోనున్నవి. తూర్పు గోదావరిలో మూడువందల కుటుంబములు. గుంటూరు జిల్లాలో ఒకవంద కుటుంబములు యున్నవి ఐదుగాక నది, ఐదు కుటుంబములచొప్పున అన్ని జిల్లాలలోను ఉన్నారు. చెంగల్పట్టుజిల్లాలో వందకుటుంబములున్నవి. ఆరవ దేశములో అన్నిప్రాంతములలోను కొద్దికొద్దిగా పదేశ. యిరవైయేశ యున్నవి.

వేగినాటివారలు మంచి రాజకీయపరిజ్ఞానము కలవారు. రాజసులుఅని ఒకపూర్వకవి వర్ణించెను. "రసగంగాధరము"ను రచించిన ప్రసిద్ధ జగన్నాథ పండితరాయలు (ముంగండ వాసి) యీశాఖీయుడే.

కౌశలనాడి కూడ మిక్కిలి చిన్నశాఖయే. గుంటూరు జిల్లాలో ఆరెపల్లి-పొన్నపల్లి-అగ్రహారములు ఒకవందయిండ్లుగల ఊళ్లు. ప. గో. నర్సాపురంలో పేరయిండ్లున్నవి సింగరపోల్ల చెదిరిపోయియున్నారు వీరు వైదికవిద్యలచే ఎక్కువశ్రద్ధ చేయుదురు బహుశః కోసలదేశమునుండి వీరు వచ్చియుండనోపు

తెలగాణ్యులు ఆంధ్రదేశమంతటిలోను ఉన్నారు వేగినాట్ల సంఖ్య కొన్నివేలకన్న బాహుళ్యమైనది దేశమంతటిలోను యుండుటచేత ఫలానాయూరు ముఖ్యస్థానమని చెప్పవీలులేదు పూర్వముయీశాఖయందు వైదికపండితులు హెచ్చుగానేయుండిరి లౌక్య, రాజకీయములలో తెలగాణ్యులంత హెచ్చు ప్రసిద్ధి పొందియుండలేదు.

మురి [కి] కినాటివారు పశ్చిమాంధ్ర జిల్లాలలోను, మైసూరుసీమలోను అధికసంఖ్యాకులుగానున్నారు, దక్షిణాదిలోకూడ వందలాది కుటుంబములున్నవి. త్యాగరాజు యీశాఖీయుడే. సర్, మోక్షగుండం విశ్వేశ్వరయ్యకూడ వీరే. శృంగేరి, శివగంగ, పుష్పగిరి పీఠాధిపత్యము సదా యీ శాఖవారే అందిపుచ్చుకొనుచుందురు. వీరిలని ఉత్తరసర్కారులలో ఏలూరు, గోదావరి, కొవ్వూరులలో ఒకవంద కుటుంబములున్నవి. వీరు అచట తెలగాణ్యులతో సంబంధములు చేయుచుందురు. మొత్తముమీద మురికినాటి కుటుంబములు రెండువేలుండునని యూహింపవచ్చును.

వెలనాటివారు పూర్వాంధ్రసీమలో హెచ్చు సంఖ్యాకులు. వీరు నేడు ప్రతివిషయములోను మిగిలిన నాడులకన్న అధిక్యతతో నున్నారు. వెలనాట్లు విదర్భదేశమునుండి వచ్చిరని వాడుక. పూర్వము వైదికపాండిత్యములోనే కాకుండ యీనాటి లౌకికౌన్నత్యతలోకూడ వెలనాట్లకు గొప్పస్థానమున్నది. శ్రీ శ్రీ సర్. బి ఎన్. శర్మ, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, శ్రీయుతులు జిడ్డుకృష్ణమూర్తి, వేదం రామేశం పంతులు, కొండిరామమూర్తిపంతులు, టి. రాఘవయ్యపంతులు; ముట్నూరి కృష్ణారావు, బులుసు సాంబమూర్తి మున్నగు అగ్రప్రముఖు లీశాఖలోనివారే. వారు లౌక్య, ధర్మములో ఆరువేల నియోగులతో పరిసమానముగ పోటీపడుచున్నారు.

ద్రావిడులలో నాలుగు విధములు. వీరు పూర్వము తమిళులే, దక్షిణాదినుండి వచ్చి ఆంధ్రావనిలో స్థిరపడిపోయిరి. వీరిలో కోనసీమ [పేరూరి] ద్రావిడులు విశేషసంఖ్యాకులు. రమారమి వేయికుటుంబములవారున్నారు. తూ. గో. జి. పేరూరు అగ్రహారము వీరిముఖ్యస్థానము. ఈశాఖీయులు వైశాఖ, తూర్పుగోదావరిజిల్లాలలోనే యున్నారు తెలుగును తమమాతృభాషగా తీసికొన్నను నేటికిని వారిలో కొన్ని దక్షిణాదిసాంప్రదాయములను చూడగలము పెద్దవయస్కులైన స్త్రీలు యెడమపైటనే వేయుచున్నను కొందరు కుడిపైటనే యవలంబించుచున్నారు వీరు తెలుగుదేశమున కెప్పుడు వచ్చిరో తెలియదుకాని, మధుర తంజావూరు నాయకరాజుల పరిపాలనలో వీరిలో కొన్నివందల కుటుంబములు తమిళజిల్లాలకుపోయి అచట నివసించుచు తెలుగుభాషను ఆంధ్ర సాంప్రదాయములను నిల్పుచున్నారు. పేరూరి ద్రావిడులలో వైదికవిద్యలు విశేషముగ నుండెడివి అధునిక లౌక్యులలో శ్రీ శ్రీ పేరి నారాయణమూర్తి (మద్రాసు), శ్రీయుతులుగంటిలక్ష్మన్న పంతులు, వఝ్ఝ సోమసుందరం పంతులు మున్నగు సుప్రసిద్ధ న్యాయవాదులు వచ్చిరి.

శ్రీ శ్రీ రాజేశ్వసింహాచలయనసలు అడిభట్ల నారాయణదాసు, కాశీ సుబ్బరాయ శాస్త్రివంటి మహాపండితులు ఆరామద్రావిడుల (తోటఅరవ అందురు) ముఖ్యస్థానము ప. గో. జి. లోని కాకరపర్రు,—మూడు వైదికవిద్యా పీఠములుగా నుండెడివి. ఆరామద్రావిడులు సంఖ్య చాలచిన్నది. వీరి యాచారము అన్నియు ఆంధ్రానుకరణమే. శ్రీ శ్రీ అకొండి వ్యాసమూర్తిశాస్త్రి. శ్రీయుతులు చర్ల భాష్యకారశాస్త్రి, చళ్లపల్లి వేంకటశాస్త్రి మున్నగువారలీశాఖీయులే. వీరిమాతృభాషయు తెలుగైపోయినది. దిమ్మగుంట ద్రావిడులని నెల్లూరుజిల్లాలో నున్నారు. వీరు అన్ని విషయములలోను ఆంధ్రులైపోయినారు. వీరి సంఖ్య బహుతక్కువ. లౌక్యప్రవృత్తిలో బహుకొద్దిమంది పైకి వచ్చిరి. వీరు మంచి వ్యవసాయకులు.

పుదూరు ద్రావిడులు కూడ నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా పుదూరు అగ్రహారికులు వీరాంధ్రాచారములను చాలవరకలవరచుకొన్నను యింకను తమిళము యింట్లో మాట్లాడుచుందురు. వీరుకూడ స్వల్పసంఖ్యాకులే. శ్రీ శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి, నాదెళ్ల రామస్వామి శాస్త్రి. శ్రీయుతులు సర్ అల్లాడికృష్ణస్వామయ్య (అడ్వకేటు జనరల్ మద్రాసు), మామిడిపూడి వెంకటరంగయ్యపంతులు (ఆంధ్రవిశ్వవిద్యాలయము) గార్లు పుదూరు ద్రావిడులు. వీరిలో కొందరచ్చటచ్చట దక్షిణాది తమిళబ్రాహ్మణులతో సంబంధములు చేయుచున్నారు.

లౌక్యులలో కరణకమ్మ వ్యాపారులు ప్రత్యేకమనొకశాఖ. వీరలసంఖ్య అత్యల్పము. నియోగులకువలెనే వీరిలోకూడ లౌక్యవృత్తి జీవనమైయున్నది. కరణ కమ్మలు స్మార్తులైనను, మధ్వులనుండి పిల్లలను వివాహము చేసికొనుట ఆచారమైయున్నది ఈశాఖీయులందరు దేశమంతటను చెదిరియున్నారు

నందవర్గ్యులను శాఖవారు నియోగులలో భాగమేనని చెప్పుదురు ఉత్తర సర్కారులలో వీరు కొన్ని కుటుంబములవారున్నారు పశ్చిమాంధ్రమండలములలో వీరు హెచ్చుగా నున్నారట. వీరు స్మార్తులు. వృత్తి లౌక్యము మైసూరాంధ్రభూమిలోకూడ నున్నారు.

గోలకొండవ్యాపారులు [వీరిని తెలంగాణములో కొన్నిచోట్ల రామానుజులందురు] సంఖ్యలో కొద్దిగానున్నను తెలుగుసీమయంతటలో నున్నారు వీరిని తెలగాణ్యపు నియోగులందురు వీరు వైష్ణవసాంప్రదాయములననుసరించుచున్నారు వీరిది లౌక్యవృత్తి బ్రాహ్మణులలో యితరశాఖలవారికిని, ఆంధ్రరాష్ట్రములో గోలకొండ వ్యాపారులకును భోజన ప్రతిభోజనములున్నవి. కాని తెలంగాణములో లేవని తెలిసినది

ఇంక వెలనాటి వైదికులవలెనే ఆరువేల నియోగులుకూడ ఆంధ్రబ్రాహ్మణ శాఖలలో ప్రాముఖ్యమైనస్థానము నలంకరించుచున్నారు. వీరు వెలనాటి నియోగులుగా పరిగణింపబడెదరు. ఆంధ్ర రాజకీయరంగమున వీరును గణనీయమైన పదవులలో నున్నారు. శ్రీ శ్రీ సర్. మోచర్ల రామచంద్రరావు, శ్రీయుతులు భోగరాజు పట్టాభిసీతారామయ్య, దేమవరపు రామదాసుపంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు, సర్. ఎస్. రాధాకృష్ణయ్య [వీరు అసలు పాకనాటి నియోగులట], టంగుటూరిప్రకాశంపంతులు మున్నగువారలు. వీరిసంఖ్య ఆంధ్రావనియంతటను కలదు. గ్రామకరణీకములన్నియు మూడువంతులు వీరిఅధీనమైయున్నవి. వీరిలో అష్టభోగులవారు, నిలువుభోట్లవారు అని రెండురకములవారున్నారు. వైశాఖ, గోదావరి జిల్లలవారికన్న కృష్ణ, గుంటూరు జిల్లల నియోగులు వైదికాచారములను హెచ్చుగా నాచరింతురు. వర్ణవ్యవస్థనుగురించి శంకించుయీరోజులలోకూడ అచ్చటచ్చట వైదికనియోగి కక్షలుండుట చోద్యముగనున్నది.

ఆరామ్యులను శాఖలోను స్వల్పసంఖ్యాకులుగా మనదేశమంతటిలో యున్నారు. వీరు నియోగుల కన్యకలను వివాహమాడుదురు. శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారీశాఖీయులే, పెదచెప్పిన శాఖలవారు ఋగ్వేదీయులు, కృష్ణయజుర్వేదీయులున్నారు. కొలదిగ సామవేదీయులున్నారు. ఈమూడు వేదశాఖలవారు అన్యోన్యముగ వివాహసంబంధములను చేసికొనుచుందురు.

ఆంధ్రరాష్ట్రములో కృష్ణయజుర్వేదశాఖ మిక్కిలి బాహుళ్యమైనది. తర్వాత శుక్లయజుర్వేదమునుయాజ్ఞవల్క్యశాఖ చిన్నదిగానున్నది. వీరికిని యితరవేదశాఖలవారికిని బంధుత్వములులేవు. యాజ్ఞవల్క్యులలో వైదికులు నియోగులుఅని వేరువేరుగానున్నారు. కాని అచ్చటచ్చట వీరుభయులు సంబంధములు చేసికొందురట. వీరిలోను ప్రముఖులగు రాజకీయనాయకులున్నారు. శ్రీయుతులు కొండ వెంకటప్పయ్య, వరహాగిరి వేంకటజోగయ్యపంతులు [ఆంధ్రమహాసభాధ్యక్షులు] వి.వి. గిరి మున్నగువారలు.

వీరందరుగాక ఆదిశైవులు, వైఖానసులుఅను రెండుశాఖలవారు ఆర్చకశాఖలకు సంబంధించియున్నారు ఈరెండుశాఖలవారు ఎవరికివారే యితరబ్రాహ్మణులతో భోజనంచేయరు.

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.